లక్ష్యం సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపథ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్
రీజనల్ మేనేజర్,
సెల్: 63042 20819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

లక్ష్యం సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపథ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
కె.శ్యామ్, రీజనల్ మేనేజర్ సెల్ : 63042 20819

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:349 గురువారం 12-2-2026 పేజీలు : 8 వెల: 3/-


LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

### ఐక్యంగా, బలంగా మరో 15 ఏళ్లు

# కూటమి కొనసాగాలి

- గుజరాత్ తరహాలో ఒకే ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి...ఏపీలోను అదే జరగాలి
- సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ఎన్నికల నాటి కంటే ప్రజా మద్దతు పెరిగింది
- ప్రభుత్వ విజయాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలిడ ఎమ్మెల్యేలు, మంత్రులు ఓనర్షిప్ తీసుకోవాలి
- కేంద్ర సాయం లేకపోతే ఇన్ని కార్యక్రమాలు సాధ్యం కాదు
- ఎన్నికల సమయంలో ఏ స్ఫూర్తితో పని చేశామో... అదే స్ఫూర్తి ఎప్పటికీ కొనసాగాలి
- సభను పకడ్బందీగా నడుపుదాం... అర్థవంతమైన చర్చలు నిర్వహిద్దాం
- ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశంలో సీఎం చంద్రబాబు
- ప్రతి ఒక్కరూ కూటమి ధర్మానికి కట్టుబడి ఉండాలి: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- గత 20 నెలల్లో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను నేతలకు వివరించిన మఖ్యమంత్రి





**అమరావతి, ఫిబ్రవరి 11 (లక్ష్యం న్యూస్)**

రాష్ట్రంలో మరో 15 ఏళ్ల పాటు కూటమి ఐక్యత ఇలాగే కొనసాగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ 20 నెలల్లో కూటమి నాయకత్వంలో ఎక్కడా విభేదాలు ఏర్పడలేదని, ఇది శుభ పరిణామమని చెప్పిన సీఎం ఇదే ఐక్యత ఇకపైనా కొనసాగాలని, అప్పుడే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఇందుకు తగ్గట్టుగా మంచి పనులు చేసి ఎమ్మెల్యేలు పేరు తెచ్చుకోవాలన్నారు. మొన్నటి ఎన్నికల కంటే నేడు కూటమి బలం, ప్రజల మద్దతు మరింత పెరిగిందని... ఎన్నికల ముందు ఏ స్ఫూర్తితో పనిచేశామో, అదే స్ఫూర్తితో మున్ముందు పని చేయాలన్నారు. మూడు పార్టీలు ఐక్యంగా ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడిగే పరిస్థితి ఉండాలన్నారు. అసెంబ్లీ కమిటీ హాలులో ఎన్డీఏ శాసనసభా పక్ష ఎమ్మెల్యేలు, శాసనమండలి సభ్యులతో ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ నిబద్ధతో పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించారు. గుజరాత్‌లో వరుసగా ఐదుసార్లు బీజేపీ గెలిచి అధికారంలో ఉందని, ఇదే స్ఫూర్తితో ఇక్కడా విజయాలు సొంతం చేసుకోవాలన్నారు. శాశ్వతంగా రాజకీయాల్లో నిలబడేలా అందరూ మంచి పేరు తెచ్చుకోవాలని సీఎం సూచించారు. ఈ 20 నెలల్లో చాలా కష్టపడి, ఐక్యంగా పని చేశామని సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. వైసీపీ ఐదేళ్ల ఏళ్ల విధ్వంసాన్ని అధిగమించి... ప్రగతి వైపు రాష్ట్రాన్ని తీసుకువెళుతున్నామన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం 15 ఏళ్లు కూటమి కలిసి ఉంటుందని, ఐక్యంగా ముందుకు వెళతుందని డిప్యూటీ సీఎం చెప్పారు. ఎన్నికల్లో ఏ స్ఫూర్తితో పనిచేశామో... భవిష్యత్‌లో అలాగే పని చేయాల్సి ఉంటుందన్నారు. పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు ఉంటే అంతర్గతంగా కూర్చుని వాటిని పరిష్కరించుకోవాలని పవన్ కళ్యాణ్ చెప్పారు. కూటమి ధర్మాన్నికి ప్రతి ఒక్కరం కట్టుబడి బడి పని చేయాలని సూచించారు.

**అర్థవంతమైన చర్చలు జరగాలి**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'జిల్లాల వారీగా ఎమ్మెల్యే, ఎంపీలు, ఎస్పీ, కలెక్టర్లతో ఉమ్మడి సమావేశం నిర్వహిస్తాం. పొలిటికల్ గవర్నెన్స్‌లో భాగంగా ఎమ్మెల్యేల గౌరవాన్ని పెంచుతాం. నియోజకవర్గాల్లో పెండింగ్ పనులు గుర్తిస్తే ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేద్దాం. మనం చేసే అభివృద్ధి కార్యక్రమాలు ఫలితాలను ఇస్తున్నాయి. మనం ఇంకా పూర్తిగా కోలుకోలేదు... కానీ వ్యవస్థలను గాడిన పెట్టాం. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా నియోజకవర్గాల్లో చేసిన పనులను ఎమ్మెల్యేలు ఓన్ చేసుకోవాలి. అసెంబ్లీ సమావేశాలను సభ్యులు సీరియస్‌గా తీసుకోవాలి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సభ్యులు అంతా సభలో ఉండాల్సిందే. నేను కూడా సభను పూర్తిగా ఫాలో అవుతా... సభ్యుల ప్రసంగాలు, మంత్రులు సమాధానాలు వింటాను. సభలో సబ్జెక్టులపై అర్థవంతమైన చర్చలు జరగాలి. మా సమస్యలపై మా ఎమ్మెల్యేలు మాట్లాడారు, మంత్రులు సమాధానం చెప్పారు అని ప్రజలు అనుకోవాలి. విప్‌లు సంతృప్తికరంగా పని చేయాలి. ఎదుటివారు తిట్టారని మనం కూడా బూతులు తిట్టకూడదు. ప్రజల ఆమోదయోగ్యంగా సభ జరగాలి.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**కేంద్ర సాయంతోనే ఇంతటి పురోగతి**

'నాడు ఎన్నికల్లో చెప్పిన అన్ని పథకాలు ఇస్తున్నామంటే కేంద్రం ఎంతో సహకారం అందిస్తోంది. అందుకే వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని గాడిన పెట్టాం. కేంద్రం అమరావతి, పోలవరానికి డబ్బులు ఇవ్వకపోయి ఉంటే నేడు ఈ ప్రాజెక్టులు ప్రారంభం అయ్యేవి కాదు. 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకిత చేస్తున్నామంటే కేంద్రం సాయం అందించడమే కారణం. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కేంద్ర సాయంతో నిలబెట్టాం. మన ప్రజల కోసం, మన రాష్ట్రం కోసం, మన విశాఖ కోసం కేంద్రం తన పాలసీనే మార్చుకుని సాయం చేసింది. ఇది చిన్న విషయం కాదు. కేంద్ర సాయంతో మొదటిసారిగా ఒక్క నెలలో రూ.54 కోట్ల లాభాలను విశాఖ స్టీల్ ప్లాంట్ సాధించింది. ఇదే స్థాయిలో పని చేస్తే అత్యుత్తమ ప్రాజెక్టుగా నిలుస్తుంది. సూపర్ సిక్స్‌తో సహా అన్ని సంక్షేమ పథకాలను అందిస్తున్నాం... కేంద్రం సహకారం వల్లనే ఇవన్నీ సాధ్యం అవుతున్నాయి. ప్రభుత్వ కార్యక్రమాలపై ఎమ్మెల్యేలు ఓనర్ షిప్ తీసుకోవాలి' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**నాడు అధికారంలో వైసీపీ అరాచకాలు**

ఎన్డీఏ-ఎల్పీ సమావేశంలో పాల్గొన్న వారిలో 90 శాతం మంది నాటి వైసీపీ ప్రభుత్వ బాధితులేనని సభ్యుల్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి అన్నారు. నేడు నీతులు చెబుతున్న వైసీపీ నేతలు... నాడు అధికారంలో చేసిన అరాచకాలను మరిచిపోయారని విమర్శించారు. వాళ్ల హయాంలో పవన్ కల్యాణ్ విశాఖ వెళితే కనీసం కారు కూడా దిగనివ్వలేదన్నారు. హోటల్ గది నుంచి బయటకు రానివ్వకుండా అడ్డుపడ్డారని సీఎం చెప్పారు. తన అరెస్టు సమయంలో మద్దతుగా పవన్ కల్యాణ్ హైదరాబాద్ నుంచి వస్తుంటే... ఆయనకు అనేక అడ్డంకులు సృష్టించారని సీఎం అన్నారు. విమానంలో వచ్చే అవకాశం లేకుండా చేశారని, రోడ్డు మార్గాన కూడా రానివ్వలేదన్నారు. ఇలా అనేక సవాళ్లను, ఇబ్బందులను ఎదిరించి కూటమి ఐక్యంగా నిలబడి ఎన్నికల్లో గెలిచిందని సీఎం వివరించారు.

**20 నెలల పాలనలో ఎన్నో విజయాలు**

రాష్ట్రంలో ప్రతీ రంగంలోనూ వృద్ధి నమోదైందని, విధ్వంసం నుంచి వికాసం వైపు పురోగతి సాధిస్తోందని ముఖ్యమంత్రి చెప్పారు. కూటమి ప్రభుత్వం 20 నెలల పాలనలో సాధించిన విజయాలు, చేపట్టిన అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. అతి తక్కువ కాలంలో ప్రజలు మెచ్చే పాలన అందించామని... ప్రజావసరాలను గుర్తించి నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. ఈ సందర్భంగా 20 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి ఈ సమావేశంలో వివరించారు. ప్రతి ఎమ్మెల్యే, మంత్రి ఈ విజయాలను, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని, ఓనర్షిప్ తీసుకోవాలని అన్నారు.









(లక్ష్యం న్యూస్) :బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసన సభకు వచ్చిన గవర్నర్ అబ్దుల్ నజీర్ గారికి స్వాగతం పలికిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు , మండలి ఛైర్మన్ మోషేన్ రాజు , సీఎం చంద్రబాబు నాయుడు , ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్

## మహా శివరాత్రి పండుగ సందర్భంగా

### విద్యుత్ అంతరాయాలు లేకుండా చూడాలి

**- విద్యుత్ డిస్కాములకు ఇంధన శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలు**

**విజయవాడ, ఫిబ్రవరి 11:(లక్ష్యం న్యూస్)**



రాబోయే మహా శివరాత్రి పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని దేవాలయాలు , పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో ఏ విధమైన అంతరాయం లేకుండా నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ డిస్కమ్‌లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. ఇంధన శాఖ మంత్రి బుధవారం డిస్కమ్‌ల సీఎండీలు ఎల్.శివశంకర్, ఐ.పృథ్వీ తేజ్, పి.పుల్లారెడ్డి లతో పాటు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాబోయే శివరాత్రి పండుగను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సరఫరా సన్నద్ధతపై ఆయన సమీక్షించారు. పెద్ద సంఖ్యలో భక్తులు ప్రధాన శివాలయాలు , ఇతర దేవాలయాలకు వెళ్లే అవకాశం ఉన్నందున, నిరంతర విద్యుత్ సరఫరా అత్యంత అవసరం అని మంత్రి పేర్కొన్నారు. భక్తుల సౌకర్యం కోసం, ధార్మిక కార్యక్రమాలు అంతరాయం లేకుండా సాగేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. పండుగ కాలంలో విద్యుత్ అంతరాయాలు లేకుండా ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. అవసరమైతే ప్రత్యామ్నాయ విద్యుత్ అందించేలా ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించేందుకు 24×7 మెయింటెనెన్స్ బృందాలు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. అనుకోని సమస్యలు తలెత్తకుండా ఫీడర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ పంపిణీ లైన్లపై ముందస్తు తనిఖీలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా తక్షణ పునరుద్ధరణ చర్యలు చేపట్టేలా సిద్ధంగా ఉండాలని, ఫీల్డ్ అధికారులందరూ అలర్ట్ గా ఉండి కచ్చితమైన పర్యవేక్షణ కొనసాగించాలని మంత్రి ఆదేశించారు. మహా శివరాత్రి సందర్భంగా విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా ఉండేలా చూడటం ప్రాధాన్యమైన , కాలపరిమితి కలిగిన పని అని, భక్తులు ఎలాంటి అసౌకర్యం లేకుండా భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకునేలా ప్రతి డిస్కమ్ సక్రమంగా చర్యలు తీసుకోవాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

## ఆరోగ్యశ్రీని చంపేస్తున్నారని

### ప్రభుత్వంపై వైఎస్ షర్మిల విమర్శలు

అమరావతి:(లక్ష్యం న్యూస్)రాష్ట్ర బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ చేసిన ప్రసంగం పూర్తిగా డొల్లగా, అవాస్తవాలు, కల్పితాలతో నిండి ఉందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు. ఎన్నికల మ్యానిఫెస్టోకు కొన్ని మెరుగులు దిద్ది చదివినట్లుగా ఉందని, రాష్ట్ర అభివృద్ధిపై కూటమి ప్రభుత్వానికి ఎలాంటి దశ, దిశ లేదని ఎద్దేవా చేశారు. 19 నెలల పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే గవర్నర్‌తో పచ్చి అబద్ధాలు చెప్పించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వానికి పాలనపై విజన్ గానీ, విజ్ఞత గానీ లేవని, సుపరిపాలన, సమతూకం మచ్చుకైనా కనిపించడం లేదని దుయ్యబట్టారు. సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్ అయ్యాయని షర్మిల విమర్శించారు. రూ. 33 వేల కోట్లతో వాటిని అమలు చేస్తున్నామని చెప్పడం పూర్తిగా బూటకమని అన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ. 3 వేలు ఇస్తామన్న నిరుద్యోగ భృతి హామీ అడ్రస్ లేకుండా పోయిందని, తల్లికి వందనం కింద 20 లక్షల మంది విద్యార్థులను, అన్నదాత సుఖీభవ కింద 40 లక్షల మంది రైతులను మోసం చేశారని ఆరోపించారు. మెగా డీఎస్సీని దగా డీఎస్సీగా మార్చారని, గోడ క్యాలెండర్లు మారుతున్నా జాబ్ క్యాలెండర్ మాత్రం రావడం లేదని విమర్శించారు. కోటి మంది మహిళలకు నెలకు రూ. 1500 ఇచ్చే ఆడబిడ్డ పథకానికి దిక్కులేదని, కానీ 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా మారుస్తున్నామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు ఎత్తును 41.15 మీటర్లకు తగ్గించి దానిలో జీవం తీశారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. సంజీవని లాంటి ఆరోగ్యశ్రీని యూనివర్సల్ హెల్త్ పాలసీ పేరుతో చంపేశారని, 1.43 కోట్ల కుటుంబాలకు వైద్యాన్ని అందని ద్రాక్ష చేశారని మండిపడ్డారు.

## వైయస్ఆర్‌సీపీ నిరసనలతో ..



**అమరావతి:(లక్ష్యం న్యూస్)**

ఏపీలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం నాడు ప్రారంభమయ్యాయిమొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. అయితే, గవర్నర్ ప్రసంగంలో అన్ని అబద్దాలు, అసత్యాలు ఉన్నాయని.. కూటమి ప్రభుత్వం కావాలనే గవర్నర్‌తో తప్పుడు ప్రసంగం చేయిస్తోందని వైయస్ఆర్‌సీపీ నేతలు ఆరోపించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ అరాచక పాలనను ప్రశ్నిస్తూ.. ప్రతిపక్ష నేతలు, వారి ఇళ్లపై జరుగుతున్న దాడులను సభ వేదికగా ఖండించారు. ఏపీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో కూటమి ప్రజా వ్యతిరేక నిర్ణయాలు, వైయస్ఆర్‌సీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడంపై వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ సహా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ వద్ద నిరసనలు తెలిపారు. ప్లకార్డులు పట్టుకుని వైయస్ఆర్‌సీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూటమి వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కూటమి పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రజల తరపున ప్రశ్నిస్తామనే కారణంతోనే ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రజల తరపున గళం విప్పేందుకు ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిందేనన్నారు. ప్రజల పక్షాన వైయస్ఆర్‌సీపీ పోరాటం చేస్తోందని.. రాష్ట్ర ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై కచ్చితంగా గళం వినిపిస్తామన్నారు. అనంతరం, సభలో గవర్నర్ ప్రసంగంపై వైయస్ఆర్‌సీపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగంలో అన్నీ అబద్దాలేనని ఆరోపించారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న గవర్నర్‌తో కూడా అబద్ధాలు చెప్పించడం బాధాకరమని అన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా గుర్తింపు ఇవ్వరు, రాష్ట్రంలో కుప్పకూలిన శాంతి భద్రతలపై నిలదీయనివ్వరు.. అంటూ నినాదాలు చేశారు. తిరుమల లడ్డూపై తప్పుడు ప్రచారం, సభ్యుల హక్కులను కాపాడాలని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ.. నినాదాలు తెలిపారు. ఎన్టీఆర్ భవన్ నుంచి వచ్చిన స్క్రిప్ట్ ను గవర్నర్ చదువుతున్నారు.

## బాపట్లజిల్లా, కర్లపాలెంలో బైకుపై మృతదేహం తరలింపు ఘటనపై

### మంత్రి పార్థసారథి ఆరా.....

**- బాపట్ల జిల్లా కలెక్టర్, బాపట్ల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ తో ఫోన్ లో మాట్లాడిన మంత్రి సారథి ...**

**-అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ....**

బాపట్ల (లక్ష్యం న్యూస్)

బాపట్ల ఏరియా ఆసుపత్రి నుండి ఒక శవాన్ని బైకుపై తీసుకెళ్లిన ఘటనపై బాపట్ల జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి గారు జిల్లా కలెక్టర్ డాక్టర్.వి.వినోద్ కుమార్ కి ఫోన్ చేసి ఆరా తీశారు. జిల్లాలో అందుబాటులో ఉన్న అంబులెన్సులు, అంబులెన్సుల కొరత, మహాప్రస్థానాలు తదితర అంశాలపై కలెక్టర్ తో చర్చించారు. శవాన్ని బైకుపై తీసుకెళ్లేంత పరిస్థితి ఎందుకు వచ్చింది? అని కలెక్టర్ ను ప్రశ్నించారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ.....బాపట్ల జిల్లా, కర్లపాలెం మండలం, చింతపాలెం గ్రామానికి చెందిన నక్క నాగేశ్వరరావు మృతదేహాన్ని బైకుపై తీసుకెళ్లిన ఘటనపై తాను ఆరా తీశానని....ఆసుపత్రి సిబ్బందికి చెప్పకుండా సదరు వ్యక్తులు నాగేశ్వరరావు మృతదేహాన్ని తీసుకెళ్లిపోయారని బాపట్ల ఏరియా ఆసుపత్రి సిబ్బంది చెప్పారని కలెక్టర్ బదులిచ్చారు. అప్రమత్తంగా వ్యవహరించాలని....పేదవారికి ఏ ఇబ్బంది రాకుండా చూసుకోవాలని ఆదేశించారు.లిప్రైవేటు వాహనం ఇచ్చేలోపే శవాన్ని తీసుకెళ్లిపోయారు : సూపరింటెండెంట్‌తదనంతరం బాపట్ల జిల్లా ఏరియా ఆసుపత్రి సూపరింటెండెట్ డాక్టర్ కె.సిద్ధార్థ గారితో మంత్రిగారు ఫోన్లో మాట్లాడారు. ఘటనకు సంబంధించిన వివరాలు ఏంటి? అని అడగ్గా....ఏరియా ఆసుపత్రిల్లో మహాప్రస్థానం సౌకర్యం లేదని, ఒకవేళ ఎవరికైనా సొంతంగా వాహనాల్లో తమకు సంబంధించిన వారి మృతదేహాలను తీసుకెళ్లే పరిస్థితి లేకపోయినా, ఆర్థిక పరిస్థితుల వల్ల ఇబ్బంది ఉన్నా....ఆసుపత్రి నుండి ప్రభుత్వ ఖర్చులతో ఒక ప్రైవేటు వాహనాన్ని ఇస్తున్నామని, దీనిపై జిల్లా కలెక్టర్ గారి నుండి సర్క్యులర్ కూడా ఉందని వివరించారు. సదరు ఘటనకు సంబంధించిన విషయంలో ఆసుపత్రి సిబ్బందికి తెలియకుండా నాగేశ్వరరావు మృతదేహాన్ని బైకుపై తీసుకెళ్లిపోయారని వివరించారు. అంతేగాకుండా....నాగేశ్వరరావు ఇంటివద్దే గుండెపోటుతో చనిపోయారని....బాపట్ల ఏరియా ఆసుపత్రికి చనిపోయిన తర్వాత తీసుకొచ్చారని పేర్కొన్నారు. సొంత వాహనం మాట్లాడుకుని తీసుకెళతామని నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు ఆసుపత్రి సిబ్బందికి చెప్పి, సిబ్బంది వేరొక ఎమర్జెన్సీ కేసును చూసే పనిలో ఉన్న సమయంలో ఈ విధంగా బైకుపై తీసుకెళ్లిపోయారని మంత్రిగారికి వివరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలకు తావులేకుండా మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని.....జాగ్రత్తపడాలని సూచించారు. తమ సొంత ఖర్చులతో ఎవరైనా తమ కుటుంబ సభ్యులు చనిపోతే తీసుకెళ్లలేని పరిస్థితులు ఉంటే....ఆసుపత్రి నుండి ప్రైవేటు వాహనాన్ని సత్వరమే కేటాయించి మృతదేహాన్ని ఇంటికి చేర్చాలని సూపరింటెండెంట్‌కు మంత్రి ఆదేశాలు ఇచ్చారు.

# సంపాదకీయం

## పాక్ యూ టర్న్ వెనుక...

రోజుకో మలుపు తిరిగిన భారత్ – పాకిస్థాన్ టీ20 వరల్డ్‌కప్ మ్యాచ్ ఎట్టకేలకు జరగనుంది. బంగ్లాదేశ్‌తో మొదలైన ఈ వివాదం చిలికి చిలికి ఓ పెద్ద గాలివానలా మారింది. బంగ్లాదేశ్‌ను టీ20 వరల్డ్‌కప్ నుంచి బహిష్కరించిన తర్వాత భారత్‌తో తాము మ్యాచ్ ఆడబోమంటూ పాకిస్తాన్ క్రికెట్ బోర్డు భీష్మించుకుని కూర్చుంది. పాక్ తీరు చూసి దాయాదుల పోరు జరగదేమో అని అందరూ అనుకున్నారు. కానీ ఓ అదృశ్య శక్తి ఎంట్రీతో పాక్ తోకముడవక తప్పలేదు.టీ ట్వంటీ ప్రపంచకప్‌లో భారత్‌తో ఆడకూడదన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్న పాకిస్తాన్ చర్యపై ఆ దేశంలో విస్తృత చర్చ జరుగుతోంది.ఆ దేశపు క్రికెటర్లు అనేకమంది దీనిని 'పాక్ విజయం'గా చెప్పుకుంటున్నారు."ఈ నిర్ణయం తీసుకున్నందుకు శ్రీలంక అధ్యక్షుడు పాకిస్తాన్‌కు కృతజ్ఞతలు చెప్పారు. ప్రభుత్వాల జోక్యం వల్ల ఈ విషయం ఆట పరిధిని దాటి పోయింది. బంగ్లాదేశ్, ఇతర సభ్య దేశాల ప్రయోజనాల కోసం పాకిస్తాన్ ఈ నిర్ణయం తీసుకోవడం అవసరం. ఎందుకంటే భారత్– పాక్ మ్యాచ్ ద్వారా వచ్చే ఆదాయంతో వాళ్లు కూడా ప్రయోజనం పొందుతారు" అని పాకిస్తాన్ మాజీ క్రికెటర్ రషీద్ లతీఫ్ జియోన్యూస్‌తో అన్నారు"మేము పరిణతితో కూడిన నిర్ణయం తీసుకున్నాం. ఈ టోర్నీలో బంగ్లాదేశ్‌కు ఎదురైన నష్టాలకు పరిహారం దక్కాలి. మా మిత్ర దేశాల కోసం మేము భారత్‌తో మ్యాచ్ ఆడుతున్నాం. మేము కావాలనుకుంటే ఆదాయంలో మా వాటా పెంచాలని డిమాండ్ చేయవచ్చు. కానీ మేమలా చేయలేదు. హుందాగా వ్యవహరించాం" అని మరో క్రికెటర్ అహ్మద్ షాజాద్ అన్నారు.ఈ నిర్ణయంతో పాకిస్తాన్‌తోపాటు మిత్రదేశాల క్రికెట్‌కు మేలు జరుగుతుందని పాకిస్తాన్ మాజీ క్రికెటర్లు అభిప్రాయపడుతున్నారు."ఇప్పుడిక దీనిపై రాజకీయాలు అనవసరం. ఈ వ్యవహారాన్ని ఇక్కడితో ముగించాలి. మేమే గెలిచామని వాళ్లుగానీ, వీళ్లుగానీ చెప్పకూడదు" అని అహ్మద్ షాజాద్ చెప్పారు."భారత్‌కు మాతో సమస్య ఉంటే, మాతో మ్యాచ్ ఆడేందుకు నిరాకరించేది. కానీ వాళ్లలా చేయలేదు. పాకిస్తాన్ మ్యాచ్ ఆడేలా ఐసీసీ ఒప్పించింది. అంటే పాక్ లేకుండా క్రికెట్ టోర్నీ నడవదని వారికి తెలుసు. క్రికెట్‌కు మా అవసరం ఉంది. మా మిత్ర దేశాల కోసమే మేమీ నిర్ణయం తీసుకున్నాం. ఇది మంచి నిర్ణయం. ఇందులో మేం గెలిచాం" అని పాక్ మాజీ క్రికెటర్ సికిందర్ బఖ్త్ అన్నారు.దీనిపై స్పందించిన బీసీసీఐ, సమస్యను పరిష్కరించడంలో ఐసీసీ పాత్రను కొనియాడింది."ఈ చర్చల ద్వారా బంగ్లాదేశ్ సెంటిమెంట్లను కూడా గౌరవించారు. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు కొంత ఉపశమనం లభించింది. వాళ్లు కూడా సంతోషంగా ఉన్నారు. ఐసీసీ ప్రయత్నాలను వాళ్లు కూడా అభినందిచారు" అని బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా అన్నారు."బీసీసీఐ శక్తివంతమైన సంస్థ. అయినప్పటికీ అది పాకిస్తాన్ క్రికెట్ బోర్డు మీద ఆధారపడుతోంది. భారత్‌తో మ్యాచ్ ఆడాలా వద్దా అనేది పాక్ క్రికెట్ బోర్డు నిర్ణయిస్తుంది. మ్యాచ్ ఆడకపోతే విధించే జరిమానా చెల్లించడానికి పాక్ క్రికెట్ బోర్డు దగ్గర డబ్బుల్లేవు. అందుకే పాక్ ఈ మ్యాచ్ ఆడేందుకు ఒప్పుకుంది. బీసీసీఐకి డబ్బులే ముఖ్యం" అని శివ సేన(యూబీటీ) రాజ్యసభ ఎంపీ ప్రియాంక చతుర్వేది విమర్శించారు."ఒక రకమైన డ్రామా నడుస్తోంది. కొన్నిసార్లు వాళ్లు భారత్‌తో మ్యాచ్ ఆడేది లేదంటారు. తర్వాత ఆడతామంటారు. అన్నీవాళ్ల సంతృప్తి కోసమే చేస్తారు. ఇప్పుడు బంగ్లాదేశ్, శ్రీలంక బతిమాలడంతో వాళ్లు ఒప్పుకున్నారు. భారత్ ఏ స్థాయిలో ఆధిపత్యం చలాయిస్తుందో ఇప్పుడు మనం ఐసీసీకి చూపించాం. అందుకే వాళ్లు ఇదంతా చేస్తున్నారు. దీనికి చికిత్స లేదు" అని భారత సీనియర్ క్రికెటర్ అతుల్ వాసన్ అన్నారు.టీ ట్వంటీ వరల్డ్ కప్‌లో భాగంగా ఫిబ్రవరి15న భారత్‌తో ఆడాల్సిన మ్యాచ్ ఆడేందుకు పాక్ జట్టుకు అనుమతి ఇస్తూ ప్రధాని షాబాజ్ షరీఫ్ నిర్ణయం తీసుకున్నారు. మిత్రదేశాల అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.పాకిస్తాన్ క్రికెట్ బోర్డు, ఐసీసీ ప్రతినిధులు, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు సభ్యుల మధ్య జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో తీసుకున్న నిర్ణయం గురించి ప్రధాని షాబాజ్ షరీఫ్‌కు పాక్ క్రికెట్ బోర్డు చైర్మన్ మోహిసిన్ నఖ్వీ వివరించారు.పాకిస్తాన్ క్రికెట్ బోర్డుకు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అభ్యర్థనలు, శ్రీలంక క్రికెట్ బోర్డు రాసిన లేఖలు, యూఏఈ, ఇతర సభ్య దేశాల సందేశాల ఆధారంగా పాకిస్తాన్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని బీబీసీ ఉర్దూ తెలిపింది.భారత్‌తో మ్యాచ్ విషయంలో పాక్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిస నాయకే కృతజ్ఞతలు తెలిపారు.మరో వైపు కిస్థాన్ రోజుల వ్యవధిలోనే తన మనసు మార్చుకొని, భారత్‌తో మ్యాచ్ ఆడాలని నిర్ణయించుకోవడానికి చాలా కారణాలే ఉన్నాయి. ఐసీసీ చీఫ్‌గా ఉన్న జై షా పాకిస్థాన్ క్రికెట్ బోర్డును అష్ట దిగ్బంధనం చేశాడని చెప్పొచ్చు. భారత్‌తో మ్యాచ్ ఆడకపోతే.. పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు ఇచ్చే రెవెన్యూ వాటాను ఆపేస్తామని, దీర్ఘకాలంపాటు ఆంక్షలు విధిస్తామని ఐసీసీ హెచ్చరించింది. మరోవైపు బ్రాడ్‌కాస్టర్ సైతం రంగంలోకి దిగి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పీసీబీకి వార్నింగ్ ఇచ్చింది. అదే జరిగితే నష్ట పరిహారంగా పీసీబీ భారీ మొత్తంలో చెల్లించాల్సి వస్తుంది. ఓవైపు ఐసీసీ నుంచి వచ్చే ఆదాయం ఆగిపోయి, మరోవైపు బ్రాడ్‌కాస్టర్‌తో న్యాయపోరాటం చేయాల్సి వస్తే.. పీసీబీ ఆర్థిక కష్టాలు మామూలుగా ఉండవు.ఇక భారత్‌లో టీ20 వరల్డ్ కప్ ఆడబోమంటూ టోర్నీ నుంచి బయటకు వెళ్లిన బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు కూడా.. భారత్‌తో మ్యాచ్ ఆడాలని పీసీబీకి రిక్వెస్ట్ చేసింది. క్రికెట్ మంచి కోసం ఆడండి అని పైకి చెప్పినప్పటికీ.. అసలు కారణాలు మాత్రం వేరే. ఇప్పుడు పాకిస్థాన్ కనుక భారత్‌తో మ్యాచ్ ఆడకపోతే.. పాకిస్థాన్‌తోపాటు టోర్నీ నుంచి అర్ధంతరంగా వైదొలిగిన బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుపైనా ఐసీసీ కఠిన చర్యలు తీసుకోవడం ఖాయం. అదే జరిగితే రెండు బోర్డులూ తీవ్ర ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటాయి. ఈ పరిస్థితి నుంచి తప్పించుకోవడానికి బీసీబీ పాక్‌ను వాడుకుంది.బీసీబీపై పెనాల్టీ విధించొద్దని, భారత్ తమ దేశంలో మ్యాచ్‌లు ఆడకపోవడం వల్ల రెవెన్యూ తగ్గుతోంది కాబట్టి.. తమ రెవెన్యూ వాటా పెంచాలని.. భవిష్యత్తులో అండర్-19 వరల్డ్ కప్ లాంటి టోర్నీలను బంగ్లాదేశ్‌లో నిర్వహించేలా చూడాలన్న పీసీబీ డిమాండ్ చేసింది. అయితే బీసీబీపై జరిమానా విధించకుండా ఉండటం, జూనియర్ ఐసీసీ ఈవెంట్లకు బంగ్లా ఆతిథ్యం ఇవ్వడం పట్ల ఐసీసీ సానుకూలంగా స్పందించింది.ఓవైపు బ్రాడ్‌కస్టర్‌తో వార్నింగ్‌లు, రెవెన్యూ వాటాను ఆపేస్తామని ఐసీసీ హెచ్చరికలు.. శ్రీలంక, యూఏఈ క్రికెట్ బోర్డులు రాసిన లేఖలు.. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు సైతం ఆడమని కోరడం.. ఇవన్నీ కలిసి పాకిస్థాన్‌కు మరో దారి లేకుండా చేశాయి. వీటన్నింటి వెనుక ఉన్న శక్తి ఎవరో తెలుసు కదా..!

## శివకుమార్ పట్టాభిషేకానికి ముహూర్తం ఫిక్స్ ?

**బెంగళూరు, ఫిబ్రవరి 11 (లక్ష్యం న్యూస్)**

కర్ణాటక కాంగ్రెస్ రాజకీయాలు ఒక్కసారిగా హీటెక్కాయి. ఇప్పటివరకూ తెర వెనుక సాగిన సీఎం మార్పు చర్చలు ఇప్పుడు బాహాటంగా రోడ్డుపైకి వచ్చాయి. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్థానంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను కూర్చోబెట్టాలంటూ ఎమ్మెల్యేలు బహిరంగంగా డిమాండ్ చేయడం కన్నడ రాజకీయాల్లో భూకంపాన్ని సృష్టిస్తోంది. తాజా రాజకీయ ప్రకంపనలకు కేంద్ర బిందువు ఎమ్మెల్యేలు ఇక్బాల్ హుస్సేన్, చెన్నరాజ్ హట్టిహోలి. వీళ్లిద్దరూ డీకేకు కేవలం మద్దతు తెలపడమే కాకుండా, హైకమాండ్ ముందున్న లెక్కలను కూడా బయటపెట్టారు.పార్టీ కోసం రక్తం చిందించిన డీకేకు అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ డిమాండ్ చేశారు. ఇప్పటికే 80 నుండి 90 మంది ఎమ్మెల్యేలు అధిష్టానానికి ఈ మేరకు విజ్ఞప్తి చేసినట్లు ఆయన బహిరంగంగానే వెల్లడించారు. దీనికి మరో ఎమ్మెల్యే చెన్నరాజ్ హట్టిహోలి మరింత బలాన్ని చేకూర్చారు. "80 మంది కాదు, కాంగ్రెస్ నుంచి గెలిచిన మొత్తం 136 మంది ఎమ్మెల్యేలూ డీకే శివకుమార్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారు" అని ప్రకటించారు. ఈ వ్యాఖ్యలు ఏదో యాదృచ్ఛికంగా చేసినవి కావని, సిద్ధరామయ్య క్యాంప్‌కు ఒక స్పష్టమైన హెచ్చరిక లాంటివని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. 2023 మేలో ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచీ ఈ సీటుపై గందరగోళం కొనసాగుతూనే ఉంది. ఎన్నికల్లో కాంగ్రెస్ అఖండ విజయం సాధించిన తర్వాత సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య సీఎం పీఠం కోసం పెద్ద యుద్ధమే జరిగింది. అప్పట్లో ఢిల్లీ పెద్దలు కుదిర్చిన '30 నెలల ఫార్ములా' అంటే రెండున్నరేళ్ల ఒప్పందం ఇప్పుడు డీకే వర్గానికి అస్త్రంగా మారింది. ఆ గడువు ముగియడంతోనే, ఎమ్మెల్యేలు ఇప్పుడు తమ గళాన్ని పెంచారు.సాధారణంగా ఏ పార్టీలోనైనా ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తికి వ్యతిరేకంగా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం క్రమశిక్షణారాహిత్యం కిందకు వస్తుంది. కానీ, డీకే శివకుమార్ అనుచరులు ఇంత ధైర్యంగా మాట్లాడుతున్నారంటే దీని వెనుక బలమైన స్కెచ్ ఉంది. సిద్ధరామయ్య ప్రజాకర్షణ ముందు డీకే వెనుకబడిపోకుండా, ఎమ్మెల్యేల బలం తనకే ఉందని నిరూపించుకోవడం దీని వెనుక ఉద్దేశం. సిద్ధరామయ్య తన 'అహింద' ఓటు బ్యాంకుతో పట్టు బిగిస్తుంటే, డీకే తన 'ఒక్కలిగ' సామాజిక వర్గ ఎమ్మెల్యేలను ఏకం చేస్తున్నారు. సిద్ధరామయ్య చుట్టూ ముదురుతున్న ముడా కేసు దర్యాప్తును ఆసరాగా చేసుకుని, నైతికత పేరుతో పదవిని బదిలీ చేయాలని కోరడం కూడా దీని వెనుక వ్యూహం కావచ్చు.ఎమ్మెల్యేలు బహిరంగంగా ప్రకటనలు చేస్తుంటే అధిష్టానం మౌనంగా ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది. సిద్ధరామయ్యను తప్పిస్తే వెనుకబడిన వర్గాలు ఏమౌతాయి? డీకేకు అవకాశం ఇవ్వకపోతే పార్టీకి ఆర్థిక బలం, ట్రబుల్ షూటింగ్ నెరవేరుతుందా? అనే సంకటంలో ఢిల్లీ పెద్దలు ఉన్నారు.మొత్తానికి ఎమ్మెల్యేల బహిరంగ వ్యాఖ్యలు కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు కేవలం ఊహాగానం కాదు, ఒక కార్యాచరణ అని స్పష్టం చేస్తోంది. డీకే శివకుమార్ వ్యూహాత్మకంగా తన అనుచరుల ద్వారా పావులు కదుపుతున్నారు. త్వరలోనే తనకు పట్టాభిషేకం ఖాయమనే ఆలోచనలో డీకే ఉన్నారు. ఆయన అనుచరుల తాజా వ్యాఖ్యలు ఇందుకు బలం చేకూరుస్తున్నాయి. హైకమాండ్ పైన ఒత్తిడి తీసుకురావడం ద్వారా తమ పంచాన్ని నెగ్గించుకోవాలనుకుంటున్నారు. మరి సిద్ధరామయ్య ఈ ఎమ్మెల్యేల అస్త్రం నుండి తన కుర్చీని ఎలా కాపాడుకుంటారో చూడాలి.

## ఐక్యంగా, బలంగా మరో 15 ఏళ్లు

# కూటమి కొనసాగాలి







(మొదటిపేజీ తరువాయి )

20 నెలల్లో ప్రభుత్వం అమలు చేసిన ప్రధాన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలు ఇలా ఉన్నాయి...:

1. తల్లికి వందనం : రూ.10,090 కోట్లు తల్లుల ఖాతాల్లో జమ. 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం
2. స్త్రీ శక్తి : 43.51 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు... రూ.1,532 కోట్లు ఖర్చు.
3. దీపం 2 పథకం : రాష్ట్రంలోని 1.08 కోట్ల కుటుంబాలకు ఏడాదికి ఉచితంగా 3 సిలిండర్ల పంపిణీ. ఇప్పటికి 3.64 కోట్ల సిలిండర్లు అందజేత. ఇందుకు రూ.2,891 కోట్లు వ్యయం
4. అన్నదాత సుఖీభవ : 46.86 లక్షల మంది రైతులకు ఏడాదికి మూడు విడతల్లో రూ.20 వేల చొప్పున సాయం... ఇప్పటికి రెండు విడతల్లో రూ.6,310 కోట్లు జమ
5. ఎన్టీఆర్ భరోసా : ప్రతి నెలా 63 లక్షల మందికి పింఛన్లు. ఇప్పటికి రూ.58,654 కోట్లు వ్యయం. దేశంలో అత్యధిక మొత్తంలో, అత్యధిక మందికి పింఛన్లు ఇస్తున్న రాష్ట్రంగా రికార్డు.
6. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం... వీరు ఎక్కడైనా పింఛను తీసుకునే అవకాశం.
7. మత్స్యకార భరోసా : ఏడాదికి రూ.20 వేల చొప్పున 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు.
8. నేతన్నలకు ఉచిత విద్యుత్ : మర మగ్గాలకు నెలకు 500, మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్.. లక్షకు పైగా చేనేతల కుటుంబాలకు లబ్ధి.
9. ఆటో డ్రైవర్ల సేవలో : ఏడాదికి రూ.15,000. రూ.436 కోట్లు జమ, 2.90 లక్షల మందికి లబ్ధి
10. అన్నా క్యాంటిన్ : రాష్ట్రవ్యాప్తంగా 113 నియోజకవర్గాల్లో 205 అన్న క్యాంటిన్లు, అన్న క్యాంటీన్ ద్వారా 7.50 కోట్ల భోజనాలు
11. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపు – స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు
12. వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ...అన్ని వర్గాలకు సమన్యాయం
13. 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం
14. ఇమామ్‌లకు నెలకు రూ.10,000, మౌజన్లకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం
15. అర్చకులకు వేతనం నెలకు రూ.15,000కు పెంపు -నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ.25,000, జూనియర్ లాయర్లకు రూ.10,000 గౌరవ వేతనం చెల్లింపు
16. మెగా డీఎస్సీ : ముఖ్యమంత్రి తొలి సంతకం. 15,941 టీచర్ పోస్టుల భర్తీ
17. 5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకం పూర్తి. స్టైఫండ్ రూ.4,500 నుంచి రూ.12,500కు పెంపు
18. రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ – రెవెన్యూ సదస్సులు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు.
19. అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు బాలింతలకు ఎన్టీఆర్ బేబీ కిట్లు
20. ప్రతీ నెలా 3వ శనివారం 'స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర'. పట్టణ ప్రాంతాల్లో 100 శాతం డోర్ టు డోర్ కలెక్షన్... ఇప్పటికి 105 లక్షల టన్నుల చెత్త తొలగింపు. చెత్తపన్ను రద్దు.
21. రాష్ట్ర వ్యాప్తంగా రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు. మరో రూ.3,000 కోట్లతో నూతన రహదారుల నిర్మాణం – పల్లెపండుగ ద్వారా గ్రామాల్లో 4,000 కి.మీ. రోడ్ల నిర్మాణం
22. కొత్తగా 25 పాలసీలు పరిశ్రమగా పర్యాటక రంగం గుర్తింపు – పరిశ్రమలకు రాయితీల కోసం దేశంలో తొలిసారి ఎస్క్రో ఖాతాలు – 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులకు శ్రీకారం
23. విశాఖ సీఐఐ సమ్మిట్ 610 ఒప్పందాలు. రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాలు
24. 14 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.8.74 పెట్టుబడులకు ఆమోదం, 8.36 లక్షల ఉద్యోగాలు
25. విశాఖలో 15 బిలియన్ డాలర్లతో (రూ. 1.25 లక్షల కోట్లు) గూగుల్ ఎఐ డేటా సెంటర్ ఏర్పాటు
26. అమరావతిలో క్వాంటం వ్యాలీ భవనాలకు శంకుస్థాపన. విశాఖ ఐటీ హబ్, రిలయన్స్ డేటా సెంటర్‌కు అడుగులు, టీసీఎస్ ప్రారంభం, కాగ్నిజెంట్‌కు శంకుస్థాపన
27. కాకినాడలో ఏఎమ్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టుకు శంకుస్థాపన. రెండేళ్లలో ఎగుమతులు
28. తిరుమల సహా దేవాలయాల సేవల్లో పెనుమార్పులు, 20కిపైగా ప్రధాన ఆలయాల్లో నిత్యాన్నదానాలు
29. విశాఖలో యోగాంధ్ర నిర్వహణ.., కర్నూలులో సూపర్ జీఎస్టీ సభ సక్సెస్
30. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం – పేద విద్యార్థులకు అదనంగా 110 వైద్య విద్య సీట్లు
31. పంచాయతీ రాజ్ : రాష్ట్రమంతటా ఒకే రోజు 13,326 గ్రామ సభల నిర్వహణ, దాదాపు 3 వేల పనులకు శ్రీకారం... పంచాయతీ రాజ్ వ్యవస్థలో పదోన్నతులు, 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల. ప్రతీ ఇంటికి అమరజీవి జలధార పేరుతో మంచినీటి కుళాయి కనెక్షన్లు. రూ.3,050 కోట్లతో ప్రాజెక్టుకు రూపకల్పన, 1.21 కోట్ల మంది దాహార్తిని తీర్చాలని లక్ష్యం. అడవితల్లి బాటతో గిరిజన తండాలకు రోడ్ల నిర్మాణం, శివారు గ్రామాలకు 4జీ నెట్వర్క్
32. విద్యారంగం : విద్యా వ్యవస్థలో పెనుమార్పులు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ గిన్నిస్ రికార్డ్. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణ కిట్స్, పారదర్శకంగా టీచర్ల బదిలీలు. విద్యార్థుల్లో పరిశుభ్రత పెంచేలా 'ముస్తాబు'
33. గేట్స్ ఫౌండేషన్, టాటాలతో సంజీవని ప్రాజెక్టు. యూనివర్సల్ హెల్త్ పాలసీ ప్రతిపాదనలు
34. గాడిన పడిన విద్యుత్ రంగంవిద్యుత్ చార్జీలు పెంచేది లేదని ప్రకటన ట్రూ డౌన్ కింద యూనిట్‌కు రూ.0.13 పైసల చొప్పున తగ్గింపు, రూ.4,498 కోట్ల ట్రూ అప్ భారాన్ని భరిస్తున్న ప్రభుత్వం
35. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి డబుల్ డిజిట్ గ్రోత్ 11.28 శాతం... పెరిగిన మూలధన వ్యయం
36. పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఉచితంగా స్థలం కోసం దరఖాస్తుల స్వీకరణ పూర్తి. 3 లక్షల ఇళ్లకు ఇప్పటికే గృహ ప్రవేశాలు. త్వరలో మరో 5 లక్షల ఇళ్ల ప్రారంభం.
37. ఉచిత ఇసుక పథకం అమలు. నాలా యాక్ట్ రద్దుతో పాటు నిర్మాణ రంగ అనుకూల నిర్ణయాలు
38. 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్. బీసీలకు రూ.20 వేల అదనపు సాయం
39. తగ్గిన క్రైమ్ రేట్, గంజాయి-డ్రగ్స్ అరికట్టాం, ఈగల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు.
40. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్, డేటా డ్రివెన్ డెసిషన్స్, వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర ద్వారా 921 సేవలు
41. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి కేంద్రంగా 3 రీజియన్ల అభివృద్ధికి కార్యాచరణ
42. పూర్వోదయ పథకంలో రాష్ట్రానికి దక్కిన



చోటు–రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి మరింత ఆస్కారం

43. విశాఖ రైల్వేజోన్ ప్రధాన కార్యాలయం పనులు ప్రారంభం
44. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ. 11,440 కోట్ల కేంద్ర సాయం నష్టాల నుంచి లాభాల బాట
45. దాదాపు 90 కేంద్ర పథకాల పునరుద్ధరణ..కేంద్ర నిధుల సద్వినియోగం..పేద వర్గాలకు మేలు.
46. రాష్ట్రానికి రూ. 1 లక్ష కోట్ల విలువైన నేషనల్ హైవే ప్రాజెక్టులు, రైల్వే ప్రాజెక్టులు
47. కొత్తగా రెండు జిల్లాల ఏర్పాటు... 26 నుంచి 28కి పెరిగిన జిల్లాల సంఖ్య. రెవెన్యూ డివిజన్లు 81కి చేరాయి. మొత్తం మండలాల సంఖ్య 680కి చేరింది.
48. మహిళలకు లక్ష కుట్టు మిషన్ల పంపిణీ–కుప్పంలో 5,555 ఈ సైకిళ్లు (రూ.11 వేల సబ్సిడీ)
49. రికార్డ్ స్థాయిలో ధాన్యం సేకరణ, 24 గంటల్లో జమ. ఈ ఖరీఫ్ సీజన్లో 34.23 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ, 5.48 లక్షల మంది రైతులకు రూ.8,120 కోట్లు జమ.
50. మార్కెట్ ఇంటర్వెన్షన్ – పొగాకు, మామిడి, కోకో, ఉల్లి సహా పంటలకు రూ.1,100 కోట్లకు పైగా సాయం
51. సమర్థ నీటి నిర్వహణతో 6.08 మీటర్లకు పెరిగిన భూగర్భ జలాలు (ఫిబ్రవరి, 2026)
52. సాగునీటి ప్రాజెక్టులకు ఈ 20 నెలల్లో రూ.23,793 కోట్లు ఖర్చు
53. హంద్రీనీవా పనులు పూర్తి చేసి సీమకు 43 టిఎంసిల తరలింపు
54. వెలిగొండ ప్రాజెక్టుకు రూ.571 కోట్లు వ్యయం వేగంగా లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులు
55. శరవేగంగా పోలవరం నిర్మాణం 2027 పుష్కరాలకు పోలవరం ప్రారంభం
56. తుంగభద్ర గేట్ల మరమ్మతులకు ఏపీ వాటాగా రూ.55 కోట్ల కేటాయింపు
57. ధవళేశ్వరం, శ్రీశైలం, కండలేరు, మైలవరం, గుండ్లకమ్మ, గోరకల్లు, అవుకు వంటి ప్రాజెక్టులకు రూ.610 కోట్లతో మరమ్మతులు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.878 కోట్లతో కాలువల నిర్వహణ, పూడికతీత
58. నీటి భద్రత – సమర్థ నీటి నిర్వహణతో పెరిగిన భూగర్భ జలాలు 6,047 సాగునీటి సంఘాలకు ఎన్నికలు
59. కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రం మీదుగా వెళ్లే 3 హై స్పీడ్ రైల్ కారిడార్ల కేటాయింపు
60. ఆర్థిక కష్టాలు ఉన్నా ప్రభుత్వ ఉద్యోగులకు బకాయిలు, డిఎ, టిఎ, సరెండర్ లీవ్‌లు, బెనిఫిట్స్ చెల్లింపు. ఆరోగ్య శ్రీ సహా పెండింగ్ లో ఉన్న బిల్లుల చెల్లింపు.

## వైయస్ఆర్‌సీపీ నిరసనలతో ..

(మొదటిపేజీ తరువాయి )

తన ప్రసంగంలో చదువుతున్నది వాస్తవమా కాదా అని కూడా గవర్నర్ చూడటం లేదు. 3.2 లక్షల కోట్లు అప్పులు చేసి ఎవరికిచ్చారు? అని ప్రశ్నించారు. ఈ క్రమంలో గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఏపీలో అశాంతి, అశ్లీల నృత్యాల పాలన సాగుతోందని.. కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి లేదన్నారు. మహిళా సాధికారత కొరవడింది.. రైతులకు గిట్టుబాటు ధర లేని పరిస్థితి ఉందన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలపై పోరాటం కొనసాగిస్తామని అన్నారు. చంద్రబాబు, లోకేష్, పవన్ పాలనా వైఫల్యాలను ఎండగడతామన్నారు. ఉద్యోగులపై ఈ ప్రభుత్వం తీవ్రమైన ఒత్తిడి తెస్తోంది. ప్రభుత్వం తెచ్చే ఒత్తిడితో ఉద్యోగులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఉద్యోగులకు బకాయిలు చెల్లించకుండా వేధిస్తోంది. వాలంటీర్లకు హామీలిచ్చి ఈరోజు రోడ్డున పడేశారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని మాటతప్పారు. ఉద్యోగాలిస్తామని మాయమాటలు చెప్పి యువతను మోసం చేశారు. దేశంలోనే గవర్నెన్స్‌లో ఏపీ అట్టడుగు స్థానంలో ఉందని గుర్తు చేశారు. ఇవన్నీ గవర్నర్ ప్రసంగంలో ఎందుకు చేర్చలేదని నిలదీశారు. అనంతరం, సభను వాకౌట్ చేసి బయటకు వెళ్లిపోయారు.

## పాస్టర్ సంతోష్ వర్మ (లేటు) కుటుంబానికి పదివేలు ఆర్థిక సహాయం అందజేసిన పల్నాడు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్



చిలకలూరిపేట ఫిబ్రవరి – 11 (లక్ష్యం న్యూస్)

ఏ.పీ స్టేట్ పాస్టర్స్ ఫెలోషిప్ అనుబంధంగా పల్నాడు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు గా బిషప్ నందమూరి క్రిష్టర్ పని చేయడం జరుగుతుంది. ఇటీవల సత్తెనపల్లి పట్టణానికి చెందిన దైవ సేవకులు వి.సంతోష్ వర్మ కాలం చేశారు. ఈ సందర్భంగా బిషప్ నందమూరి క్రిస్టర్ నేతృత్వంలో జిల్లా ఫెలోషిప్ ట్రెజరర్ బ్రదర్ టి రత్న కుమార్, సత్తెనపల్లి నియోజకవర్గ అడిషనల్ సెక్రటరీ రెవ ఐ డేవిడ్ లు కుటుంబాన్ని పరామర్శించి సంతోష్ వర్మ (లేటు) కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయంను పల్నాడు జిల్లా పాస్టర్ ఫెలోషిప్ తరపున అందజేశారు. తదనంతరం కుటుంబ ఆదరణ కొరకు మరియు వారి సంఘ క్షేమము కొరకు



ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఫెలోషిప్ గౌరవ సలహాదారులు రెవ. జి. సుధీర్ కుమార్,నర్సరావుపేట ఫీల్డ్ ఏ ఇ ఎల్ సీ డెలిగేట్ పి. లూథర్, చిలకలూరిపేట ఐ పి ఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రెవ.పి.చార్లెస్, మీడియా కమిటీ ప్రతినిధి గా గ్రేస్ టీవీ సీఈవో బ్రదర్ చంద్రన్, స్థానిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చరిత్రకు అద్దం పట్టిన సిరికాకొలను సిన్నది నృత్య నాటిక

**– వర్ణ ఆర్ట్స్ అకాడమీ వారిచే సుప్రసిద్ధ నాట్యకారిణి స్మితా మాధవ్ ప్రధాన పాత్రలో అలరించిన నృత్య నాటిక**

**శ్రీకాకుళం (ఘంటసాల): ఫిబ్రవరి 11 లక్ష్యం న్యూస్**



పరమాత్మ పట్ల భక్తిని కళాత్మక సౌందర్యాన్ని మాధుర్య భరితమైన భావాల మేళవింపుగా సిరికా కొలను సిన్నది నృత్య రూపకం అద్భుతంగా ఆకట్టుకుంది. వేటూరి సుందర రామమూర్తి రచించిన ఈ సిరికాకొలను సిన్నది నృత్య రూపకాన్ని శ్రీకృష్ణ దేవరాయ ఉత్సవాల సందర్భంగా శ్రీకాకుళేశ్వర స్వామి వారి దేవస్థానంలో హైదరాబాద్ వర్ణ ఆర్ట్స్ అకాడమీ వారిచే, సుప్రసిద్ధ నాట్యకారిణి స్మితా మాధవ్ ప్రధాన పాత్రలో ప్రదర్శించి ఆద్యంతం కరతాళ ధ్వనులు అందుకున్నారు. జానపదం, చారిత్రకం, పౌరాణికాల సమాహారంగా ఈ ప్రదర్శన సాగింది. దేవాదాసీల భావోద్వేగాలకు అద్దం పట్టే ఈ నృత్య నాటిక ప్రేక్షకులను శ్రీకృష్ణ దేవరాయల వారి కాలానికి తీసుకువెళ్ళింది. శ్రీకృష్ణ దేవరాయలవారు శ్రీకాకుళం దేవస్థానంలో ఆముక్త మాల్యద గ్రంథ రచన చేసిన రోజుల్లో ఈ గ్రామంలో ఉన్న దేవదాసి కుటుంబంలో జన్మించిన అలివేణి అనే యువతి తాను దేవాదాసిగా మారేందుకు ఇష్టపడక, తాను శ్రీకృష్ణుడిని భర్తగా స్వీకరిస్తున్నట్లు ప్రకటించి, శ్రీకృష్ణుని ప్రతిరూపమైన ఆంధ్ర మహా విష్ణువును స్తుతిస్తూ శ్రీకాకుళేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామికి సేవలు చేసుకుంటూ ఉంటుంది. ఆమెను కపట బుద్ధి కలిగిన మండలాధీశుడు మార్తాండ శర్మ శ్రీకృష్ణునిలా వచ్చి మోసం చేసి గర్భవతిని చేస్తాడు. మార్తాండ శర్మను శిక్షించటంతో నృత్య రూపకం ముగుస్తుంది. వేటూరి సుందర రామమూర్తి సుసంపన్నమైన కలం ద్వారా రూపుదిద్దుకున్న ఈ అద్భుతమైన నృత్యకళారూపకాన్ని స్మితా మాధవ్ తన బృందంతో రసరమ్యంగా, ఆద్యంతం ఆసక్తికరంగా ప్రదర్శించిన కళాకారులు ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. 1969లో వేటూరి సుందరరామమూర్తి రచించిన సిరికాకోలను సిన్నది నాటికను 1973లో ప్రఖ్యాత కళాకారులైన పెండ్యాల నాగేశ్వరరావు, వోలేటి వెంకటేశ్వరులు, కుమారి శ్రీరంగం గోపాలరత్నం, బాలంత్రపు రాజినికాంతరావు, కందుకూరి చిరంజీవిరావు తదితరులు కలిసి రేడియో సంగీత నాటికగా మలిచారు. స్మితా మాధవ్ ఈ నాటిక గురించి తొలిసారి, స్వర్గీయ కళాతపస్వి కె.విశ్వనాథ్ ద్వారా తెలుసుకునివేటూరితో స్నేహం, చిరకాల అద్వితీయ పరిచయంతో నృత్య నాటికగా మలిచి ప్రదర్శిస్తున్నారు. సంగీత సంపద, పదసౌందర్యంతో ప్రేక్షకులను మంత్ర ముగ్ధరాలను చేసిన ఈ నృత్య నాటిక ప్రదర్శన సంగీత మాధుర్యం, పాత్రల హృదయాల్లో దాగి ఉన్న సున్నితమైన భావోద్వేగాలు, వారి మధ్య నలిగే నైతిక సంక్లిష్టత ఆసక్తికరంగా ఉంటాయి. అలివేణి చెలికత్తెలు చంచల, జలజలుగా రాధిక, హంసిక, కుటిల రంగాజీగా భార్గవి, కపట మార్తాండ శర్మగా హరి, శ్రీకృష్ణ దేవరాయలుగా మెహెర్, కృష్ణుడుగా అదితి, అల్లసాని పెద్దన్న కవిగా శ్రేయ, గోపికలుగా ఇషి, విద్య, తుహిని, విట్టులుగా సాహితీ, సహన, విశాఖ, రాజిత, వైద్యునిగా హంసినీ, కృష్ణ పాత్రల్లో హర్షిత, అర్జున్, అభినవ్ నటించి మెప్పించారు. ప్రదర్శన అనంతరం జస్టిస్ యూవీ దుర్గాప్రసాద్, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, సర్పంచ్ ముప్పనేని రవిప్రసాద్, ఎంపీటీసీ తాడికొండ వేంకటేశ్వరరావు ఘనంగా సత్కరించారు.

# సేంద్రియ వ్యవసాయం ద్వారానే దేశ సమృద్ధి

**– పది కిలోమీటర్ల కొనసాగిన చిన జీయర్ స్వామి పాదయాత్ర**
**– దారి పొడవునా రైతులు వ్యవసాయ కూలీలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్న చినజీయర్ స్వామి**
**– పెద్ద ఎత్తున తరలివచ్చిన రైతులు మహిళలు యువకులు**
**– పాదయాత్రకు గ్రామ గ్రామాన ఘన స్వాగతం**










**చల్లపల్లి ఫిబ్రవరి 11 లక్ష్యం న్యూస్**

సేంద్రీయ వ్యవసాయం ద్వారా దేశ సమృద్ధి పెంచటమే సుఫల రైతు యాత్ర ప్రధాన ఉద్దేశ్యం అని త్రిదండీ చిన జీయర్ స్వామి అన్నారు. బుధవారం మోపిదేవి నుంచి అయోధ్య వరకు సుఫల పాదయాత్రను మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో పూజలు చేసి ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ సేంద్రీయ వ్యవసాయం చేసి భూసారాన్ని పరిరక్షించాలని జీయర్ స్వామి పిలుపునిచ్చారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, కోనేరు కరుణాకర్, తహసీల్దార్ హరనాధ్ పాల్గొన్నారు. మోపిదేవి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణం నుండి ప్రారంభమైన పాదయాత్ర మోపిదేవి నుండి ప్రారంభమై మోపిదేవి లంక నాగయ తిప్ప కోసూరు వారి పాలెం చిరువోలు లంక మీదుగా అయోధ్య చేరుకుంది చేస్తారు పాదయాత్ర పంట పొలాలను కలుపుకుంటూ కాలు నడకన కొనసాగగా పంట పొలాలలో వ్యవసాయ కూలీలు రైతులను జీయర్ స్వామీజీ కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు వ్యవసాయ సూచనలను అందించారు ఈ పాదయాత్ర సుమారు పది కిలోమీటర్లు కొనసాగగా మండుటెండను సైతం లెక్కచేయకుండా కొనసాగింది ఈ పాదయాత్రలో దారి పొడవున ఆయా గ్రామాల్లోని ప్రజలు ఘన స్వాగత పలకడంతో పాటు యాత్రలో పాల్గొన్నారు చిన జీయర్ స్వామి పాదయాత్రలో భాగంగా దారిలో కనిపించిన దేవాలయాలను సందర్శించి పూజలు నిర్వహించారు పంట పొలాలను కలుపుకుంటూ కరకట్ట మీదుగా అయోధ్య చేరుకోవడంతో పాదయాత్ర విశేషంగా ఆకట్టుకుంది అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల నుండి పెద్ద ఎత్తున రైతులు భక్తులు మహిళలు పాల్గొనడంతో పాదయాత్ర విజయవంతం అయింది ముందుగా చిన జీయర్ స్వామిజి మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శించుకుని నాగ పుట్టలో పాలు కోసం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శించుకుని పూజ నిర్వహించారు ఈ పాదయాత్రలు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తనయుడు మండలి రాజా కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ప్రముఖ రైతు సుఫల రైతు పాదయాత్ర నిర్వాహకులు కోనేరు కరుణాకర్ రావు ప్రముఖులు మతిశ్రీనివాసరావు అడపా రాంబాబు ఏఎంసి చైర్మన్ తోట కనకదుర్గ లతో పాటు తదితరులు పాల్గొన్నారు

# కోటి కుంకుమార్చన మహోత్సవం



**కొల్లిపర ఫిబ్రవరి 11 (లక్ష్యం న్యూస్)**

మండలంలోని కుంచవరం గ్రామంలో వేంచేసి ఉన్న వారాహి దేవి అమ్మవారి ఆలయంలో పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి పూజ్య శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి(బాల స్వామి) ప్రత్యక్ష పర్యవేక్షణలో బుధవారం నుండి15వ తేదీ ఆదివారం వరకు ఉచిత కోటి కుంకుమార్చన జరుగుతోందని,లోక కళ్యాణార్థం, విశ్వశాంతి, ఆయురారోగ్యం, స్త్రీల సౌభాగ్యం, వ్యాపార వ్యవసాయ, విద్యా ఉద్యోగ, వివాహ, సంతాన ప్రాప్తి కొరకు ఉచిత కోటి కుంకుమార్చనలో భక్తులు పాల్గొని స్వయంగా స్వహస్తాలతో పూజలు నిర్వహించవచ్చునని నిర్వాహకులు తెలిపారు. బుధవారం జరిగిన కోటి కుంకుమార్చన కార్యక్రమంలో ప్రముఖ ప్రవచనకర్త డాక్టర్ మాచిరాజు వేణుగోపాల్ వారాహి అమ్మవారి వైభవాన్ని భక్తులకు ప్రవచన రూపంలో తెలిపారు. ఆలయ వ్యవస్థాపకులు తన్నీరు శ్రీనివాసరావు, నాగమల్లేశ్వరి దంపతులు,నంబూరు వెంకట కృష్ణమూర్తి,ఎస్వీ యోగా కన్వీనర్ ముద్దా భక్తుని రమణయ్య,రావూరి సుబ్బారావు, గోపు రామకృష్ణ,చీరాల, గుంటూరు, విజయవాడ పరిసరాల నుండి అధిక సంఖ్యలో మహిళా భక్తులు అమ్మవారిని దర్శించి, కోటి కుంకుమార్చన లో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.



## ఘనంగా పద్మశ్రీ ఘంటసాల వర్ధంతి.

మచిలీపట్నం ఫిబ్రవరి 11 లక్ష్యం న్యూస్ :కృష్ణా జిల్లా గ్రంధాలయ సంస్థ, జిల్లా కేంద్ర గ్రంథాలయం– మచిలీపట్నం లో బుధవారం ఘంటసాల 53వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ లైబ్రరీయన్ బీరం. వెంకటరమణ పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు చిత్రపటానికి పాఠకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఘంటసాల తెలుగు సినీ సంగీత దర్శకులు, నేపథ్య గాయకులు అని, గంభీరమైన స్వరంతో చరిత్రలో నిలిచిపోయే పాటలు పాడిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ప్రసిద్ధమైనవి భగవద్గీత,పాతాళ భైరవి,దేవదాసు,మూగమనసులు జగదేకవీరుని కథ,పాండురంగ మహత్యం,కాళిదాసు,పుష్పవిలాపం, మొదలైన ప్రసిద్ధి చెందిన సినిమాలలో పాటలు ఆలపించారు ఘంటసాల వెంకటేశ్వరరావు. ఘంటసాల 1974 ఫిబ్రవరి 11న స్వగ్రామం కృష్ణా జిల్లా చౌటుపల్లి గ్రామం లో స్వర్గస్తులైనా అని తెలిపారు. ఆయన సినీ జగత్తు లో పేరు స్వర్ణాక్షరాలతో లిఖించి చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది /పాఠకులు పాల్గొన్నారు.



కృష్ణా :మచిలీపట్నం, ( 12-02-26 బుధవారం ) కలెక్టరేట్లో లోని గ్రీవెన్స్ హల్ నందు నిర్వహించిన రెవెన్యూ అధికారుల సమీక్ష సమావేశంలో ప్రసంగిస్తున్న జిల్లా కలెక్టర్ డీ.కే బాలాజీ ,

# దీన్ దయాళ్ కు ఘన నివాళి



**చీరాల ఫిబ్రవరి 11లక్ష్యం న్యూస్:**

పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా స్థానిక బిజెపి పట్టణ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వివరాల్లోకి వెళితేబుధవారం పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి కార్యక్రమా చీరాల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్వచ్ఛంద కార్పొరేషన్ డైరెక్టర్ మువ్వల వెంకటరమణారావు, కార్యక్రమం జిల్లా కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు మేడికొండ భరణి రావు , చీరాల మండలం అధ్యక్షులు బక్కా మనోహర్ రెడ్డి, అలాగే పింజల భరణి రావు, మరియు బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి నాశన మణి కుమార్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కృష్ణ అర్జున్, అవ్వారు ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి తడవర్తి రఘునాథ్ గారు ఎస్సీ మోర్చా నాయకులు కాకుమాను సుబ్బారావు, బాంబే సురేష్, మురళి, మున్నం శ్రీనివాస రెడ్డి, డి శ్రీనివాసరావు, గంజి లక్ష్మయ్య, జగదీష్, సిహెచ్ శ్రీనివాస్ రావు, మరియు తదితరులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతీ ఒక్కరికీ అక్రిడిటేషన్ మంజూరు

## - జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం ఫిబ్రవరి 11 లక్ష్యం న్యూస్**

జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్ లో వారి అధ్యక్షతన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వ జీవో నెం. 84 లోని నిబంధనల ప్రకారం 308 మందికి అక్రిడిటేషన్లు మంజూరు చేశామన్నారు. ఇంకా అర్హత ఉన్న పాత్రికేయులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారికి, వివిధ కారణాలతో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి ఈనెల 24వ తేదీన జరిగే మూడో విడత సమావేశంలో అక్రిడిటేషన్లు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.అక్రిడిటేషనులు మంజూరు కానీ పాత్రికేయులు వారి అర్హతకు సంబంధించి ఆధార పత్రాలు, అనుబంధ పత్రాలు జతపరచి మరల సమర్పించిన యెడల పరిశీలించి అక్రిడిటేషనులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా ఉన్న వివిధ జర్నలిస్టు సంఘాల సభ్యులు, మీడియా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# శివరాత్రి పై ఆలయ సిబ్బందితో సమీక్ష సమావేశం



**పెదకాకాని, ఫిబ్రవరి 11. లక్ష్యం న్యూస్:**

పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం నందు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఏర్పాట్లపై ఆలయ ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలా కుమార్ బుధవారం మధ్యాహ్నం దేవస్థానం కార్యాలయం నందు సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించినారు.మహా శివరాత్రి పర్వదినం రోజున భక్తులకు ఏటువంటి అసౌకర్యం కలగకుండా చేయవలసిన ఏర్పాట్లపై ప్రముఖంగా చర్చించారు. శ్రీ స్వామివారికి జరుగు సేవలు, కళ్యాణము, రథోత్సవము, తెప్పోత్సవము తదితర అంశాలపై ఆలయ అర్చక స్వాములకు తగు సూచనలు చేసినారు. విధుల నందు నిర్లక్ష్యంగా ప్రవర్తించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకొనుట జరుగునని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఆలయ స్థానాచార్యులు, ప్రధాన అర్చక స్వామి, ఉప ప్రధాన అర్చక స్వాములు, అర్చకులు, వేద పండితులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక



# కళా రంగానికి పుట్టినిల్లు చిలకలూరిపేట. ప్రత్తిపాటి



**- అంతర్జాతీయ నాటకాలు, కళాకారుల్ని ఏపీకి తీసుకొచ్చేందుకు తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళన సంఘం అధ్యక్షులు ముత్తవరపు సురేశ్ బాబు తీవ్రంగా శ్రమించారు.**

**- యడ్లపాడు వేదిక ఆధ్వర్యంలో ముగింపు ర్యాలీలో పాల్గొన్న మాజీమంత్రి.**

**యడ్లపాడు, ఫిబ్రవరి -11 (లక్ష్యం న్యూస్)**

నాటకాలకు నంది అవార్డులు ఇవ్వాలన్న ఆలోచన చేసి, నాటకరంగాన్ని, కళాకారుల్ని ప్రోత్సహించే దిశగా నిర్ణయం తీసుకున్న ప్రజా నాయకుడు చంద్రబాబు అని, అదే విధంగా కందుకూరి కళారత్న పురస్కారాల ప్రదానం కూడా టీడీపీ ప్రభుత్వంలోనే ప్రారంభించడం జరిగిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. గుంటూరులోని శ్రీ వేంకటేశ్వర విజ్ఞానమందిరంలో గత ఐదు రోజులుగా నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఢిల్లీ వేదిక వారి సారథ్యంలో,తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళన సంఘం యడ్లపాడు వారి ఆధ్వర్యంలో భారత్ రంగ్ అంతర్జాతీయ నాటక మహోత్సవానికి ప్రత్తిపాటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దిల్లీ నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా,యడ్లపాడు వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఉత్సవాలు చివర రోజు సందర్భంగా భారీ కళా ప్రదర్శన ర్యాలీ విజ్ఞాన మందిరం పరిసర ప్రధాన వీధుల్లో వందలాది మంది కళాకారులు,విద్యార్థులతో కలిసి ప్రత్తిపాటి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక పోటీలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయని ప్రత్తిపాటి తెలిపారు. వివిధ పాఠశాలలు, కళాశాలలు,అకాడమీలకు చెందిన విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు భారతీయ సంస్కృతికి అద్దం పట్టాయి.

**నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా విభాగం ఏపీలో ఏర్పాటయ్యేలా ముఖ్యమంత్రితో మాట్లాడతాం**

నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా విభాగం రాష్ట్రంలో ఏర్పాటు చేసే లోచన చేయాలని, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వ సహకారంతో ఈ విభాగానికి కొంత స్థలం, సొంత భవనం మంజూరయ్యేలా చూస్తానని ప్రత్తిపాటి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. రాష్ట్ర నాటక అకాడమీ సంస్థ చైర్మన్ గుమ్మడి గోపాల కృష్ణ తలుచుకుంటే, ఈ ఆలోచన వెంటనే కార్యరూపం దాల్చుతుందని ప్రత్తిపాటి చెప్పారు. కళా రంగానికి పుట్టినిల్లు చిలకలూరిపేట అని, ఆ ప్రాంతంలో ఇప్పటికీ నాటకాలు, కళలకు లభిస్తున్నఆదరణ రాష్ట్రంలో మరెక్కడా ఉండదని ప్రత్తిపాటి చెప్పారు.

**కళాకారులు వినూత్న ఆలోచనలతో తమ ప్రదర్శనల్ని ప్రజలకు చేరువ చేయాలి**

సోషల్ మీడియా ప్రభావంతో నాటక రంగం పట్ల నానాటికీ ప్రజల్లో ఆదరణ తగ్గుతోందని, మారుతున్న కాలానికి అనుగుణంగా కళాకారులు కూడా వినూత్న ఆలోచనలతో తమ ప్రదర్శనల్ని ప్రజలకు చేరువ చేయాలని ప్రత్తిపాటి సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి కొంత ఆర్థిక సహాయం చేసిందని, కానీ ఆ నిధులు సరిపోక, ముత్తవరపు సురేశ్ బాబు తన సొంత నిధులతో ఈ కార్యక్రమం విజయవంతానికి చేయూత అందించారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. అంతర్జాతీయ నాటక సమాజాన్ని ఏపీకి తీసుకురావడంలో తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళన సంఘం అధ్యక్షులు ముత్తవరపు సురేశ్ బాబు ఎంతో కృషి చేశారని, విదేశీ కళాకారుల్ని రాష్ట్రానికి తీసుకొచ్చి, అంతర్జాతీయ స్థాయిలో ఏపీ ఖ్యాతి పెంచారని, ఇందుకోసం ఆయన 6 నెలలుగా శ్రమిస్తున్నారని ప్రత్తిపాటి ప్రశంసించారు. సురేశ్ బాబు నాటకాలపై మక్కువతో తన కుటుంబంతో కూడా ఎక్కువ సమయం గడపలేకపోతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. కార్యక్రమంలో వేదికపై గుమ్మడి గోపాలకృష్ణ, డాక్టర్ ముత్తవరపు సురేష్ బాబు, కందిమల్ల సాంబశివరావు, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పాండురంగారావు, దండా గోపి, వివిధ కాలపరిషత్ నిర్వాహకులు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీల పట్ల ప్రత్తిపాటికి ఉన్న ప్రత్యేక గౌరవం కు నిదర్శనం.

## మున్సిపల్ చైర్మన్ రఫాని

- ముస్లిం మైనారిటీల సంక్షేమమే ధ్యేయం
- కమ్యూనిటీ హాళ్ల అభివృద్ధిపై ముస్లిం మైనార్టీ కమిటీతో ఆత్మీయ సమావేశం
- నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు కృతజ్ఞతలు.



**చిలకలూరిపేట, ఫిబ్రవరి -11 (లక్ష్యం న్యూస్ )**

పట్టణంలోని ముస్లిం మైనారిటీల సామాజిక,సాంస్కృతిక అవసరాల కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ రఫాని స్పష్టం చేశారు. బుధవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు ముస్లిం నాయకులు,సభ్యులు,వార్డు స్థాయి ప్రజాప్రతినిధులు, ముస్లిం మైనారిటీ నాయకులతో ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు.

**కమ్యూనిటీ హాళ్ల అభివృద్ధిపై చర్చ**

ముఖ్యంగా పట్టణంలోని మద్ది నగర్ - రహమత్ నగర్ ఆనుకుని ఉన్న ముస్లిం మైనారిటీ కమిటీ హాల్, అలాగే సుభాని నగర్ లో ఉన్న కమ్యూనిటీ హాల్ అభివృద్ధిపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ రెండు కమిటీహాళ్ల ఆధునీకరణకు, మౌలిక సదుపాయాల కల్పనకు తీసుకోవాల్సిన చర్యల గురించి నాయకుల నుంచి సలహాలను స్వీకరించారు.

**ఎమ్మెల్యే ప్రత్తిపాటి చొరవతో నిధులు**

ఈ సందర్భంగా చైర్మన్ రఫాని మాట్లాడుతూ ముస్లిం సోదరుల చిరకాల కోరిక మేరకు కమ్యూనిటీ హాళ్ల అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు మంజూరు చేయించారని తెలిపారు. మైనారిటీల పట్ల ఎమ్మెల్యేకు ఉన్న ప్రత్యేక గౌరవానికి ఇది నిదర్శనమని, ఈ నిధులతో హాళ్లను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు.

**పాల్గొన్న ప్రముఖులు**

ఈ కార్యక్రమంలో అంజిమన్ కమిటీ బాధ్యులు, వివిధ వార్డులకు చెందిన ముస్లిం మైనారిటీ కౌన్సిలర్లు, అర్బన్ పార్టీ నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# దేశాన్ని ప్రేమించే వారైతే డ్రగ్స్ కు దూరంగా ఉండండి.

## -మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు .

**మైలవరం,ఫిబ్రవరి :11 (లక్ష్యం ప్రతినిధి )**

దేశాన్ని ప్రేమించే వారైతే డ్రగ్స్, మత్తుకు దూరంగా ఉండాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పిలుపునిచ్చారు. మైలవరం పట్టణంలో డ్రగ్స్ పై దండయాత్ర కార్యక్రమంలో విజయవాడ సీపీ ఎస్.వి రాజశేఖరబాబు, ఐపీఎస్, పోలీసు అధికారులతో పాటు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు బుధవారం పాల్గొన్నారు. విద్యార్థులు, ప్రజలు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా గళమెత్తారు. ప్రతిజ్ఞ చేశారు. సైకిల్ ను తొక్కి ర్యాలీలో పాల్గొన్నారు.'డ్రగ్స్ వద్దు బ్రో.. సైకిల్ తొక్కు బ్రో..', 'సిగరెట్టు- రోగానికి మొదటి మెట్టు.. గుట్కా- నరకానికి దగ్గరి దారి.. గంజాయి- శ్మశానంలో చోటు ఖరారు.. డ్రగ్స్- ఆ మూడింటికీ మించి..' అంటూ నినదించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ "ప్రతి విద్యార్థి, యువకుడు తన కుటుంబానికి, ఈ దేశానికి ఉపయోగపడాలన్నది కూటమి ప్రభుత్వ ఆకాంక్ష. గంజాయి, డ్రగ్స్ బారిన పడితే ఏదో ఒకరోజు పట్టుబడక తప్పదు. ఎన్‌డీపీఎస్ యాక్టు కింద అరెస్టయితే వారి జీవితంపై పిడుగు పడ్డట్లే..కనీసం పదేళ్ల జైలు శిక్ష పడుతుంది. జీవితంలో కీలక సమయం కోల్పోతారు. డ్రగ్స్, గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు యువత, విద్యార్థుల జీవితాలను చిత్తు చేస్తున్నాయి. ఎన్నో దుష్పరిణామాలకు కారణమవుతున్నాయి. ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి వినియోగం లేకుండా చేయడమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. డ్రగ్స్ తీసుకుంటే చేజేతులా జీవితాన్ని నాశనం చేసుకున్నట్లే. మీరు తీసుకునే డ్రగ్స్ మీకు, మీ కుటుంబానికే కాదు సమాజానికి, దేశానికీ నష్టమే. డ్రగ్స్‌కు దూరంగా..లక్ష్య సాధనకు దగ్గరగా ఉండాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఏపీ గంజాయి ఉత్పత్తి కేంద్రంగా, డ్రగ్స్ దిగుమతికి చిరునామాగా మారింది.




కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గంజాయి సాగు గణనీయంగా తగ్గిందన్నారు. స్నేహితులు, తెలిసినవారు ఒత్తిడి చేశారనో, ఆసక్తితోనో ఒకసారి మత్తుకు అలవాటు పడితే శారీరకంగా, మానసికంగానే కాదు మొత్తం జీవితాన్నే కోల్పోతారు. తల్లిదండ్రులు కూడా పిల్లల్ని నిరంతరం గమనిస్తూ ఉండాలి. వారి ప్రవర్తనలో తేడా కనిపిస్తే తల్లితండ్రులు వెంటనే అప్రమత్తం కావాలి. తక్షణమే వారికి కౌన్సిలింగ్ ఇచ్చి దురలవాట్లను మాన్పించాలి." అని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు సూచించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ మైలవరం ఎస్సై సుధాకర్. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు

# దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12న జరిగే

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి.

## - ప్రజా సంఘాల నాయకులు



**చిలకలూరిపేట, ఫిబ్రవరి-11 (లక్ష్యం న్యూస్)**

కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నెలలో 12వ తేదీన దేశ వ్యాప్తంగా తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయ వంతం చేయాలని నరసరావుపేట మహాత్మ గాంధీ పార్క్ వద్ద జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని అన్ని సామాజిక వర్గాల ప్రజలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిడియం రాష్ట్ర నాయకులు వై. వెంకటేశ్వరరావు నల్లపాటి రామారావు, పిడియం జిల్లా కార్యదర్శి జి రామకృష్ణ, ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. కోటా నాయక్, ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శీను నాయక్, ఏఐవైఎఫ్ నాయకులు బి .రాంబాబు నాయక్ ,ఆర్ శివుడు నాయక్, తదితరులు పాల్గొని 12వ తేదీన దేశవ్యాప్తంగా కార్మికులు, రైతులు, అసంఘటిత కార్మికులు, అంగన్వాడీలు, ఉద్యోగ, ఉపాధి రంగాలలో పనిచేస్తున్న వారందరు రావాలని పిలుపునిచ్చారు.

# కుష్టువ్యాధి నిర్మూలన పక్షోత్సవాలు



**తెనాలి ఫిబ్రవరి11(లక్ష్యం న్యూస్)**

కుష్టు వ్యాధి నిర్మూలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వంజాతీయ కుష్టు నిర్మూలన పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ జంగం శ్యామ్ తెలిపారు. కుష్టు వ్యాధి నిర్మూలన పక్షోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక కొత్తపేటలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం నందు లెప్రా సొసైటీ వారిచే అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లా మలేరియా, ఫైలేరియా శాఖల అధికారుల సమన్వయంతో కుష్టు వ్యాధి నిర్మూలన పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తెనాలి పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని అప్పుడే దానిని నివారించగలమని అన్నారు. యుఎల్ బి ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి మాట్లాడుతూ స్పర్శ లేని మచ్చలుంటే వెంటనే ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలని సూచించారు. డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ జంగం శ్యామ్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి మైకోబాక్టీరియం లేప్రే అనే బ్యాక్టీరియా వల్ల వస్తుందని సరైన కాలంలో చికిత్స చేసుకుంటే దీనిని కూడా పూర్తిగా నయం చేయవచ్చని అన్నారు. కుష్టి వ్యాధిగ్రస్తులకు విశ్రాంత హెల్త్ సూపర్వైజర్ వీరయ్య దుప్పట్లు ,టవల్స్ పంపిణీ చేయగా, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీకంఠ ఉమాకాంత్ భోజన వసతి ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఫైలేరియా ఎస్ హెచ్ ఐ జి రవికుమార్ ,టి.బి. సూపర్వైజర్ రవికుమార్ ,లేప్రా సొసైటీ సాతిరి రమణయ్య , ఫైలేరియా సూపర్వైజర్ తిరువీధుల శివరామ ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ మున్నంగి రత్నాకరరావు,మైలా అప్పారావు,షేక్ బాషీద్,మలేరియా ,ఫైలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుధ్ద్య పనులను పరిశీలించిన కమిషనర్



**తెనాలి ఫిబ్రవరి11(లక్ష్యం న్యూస్)**

పట్టణం లోని 28 వ వార్డు సుందరయ్య నగర్ కాలనీ లో జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్ద్య పనులను బుధవారం మున్సిపల్ కమిషనర్ రామా అప్పలనాయుడు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు కలిసి పరిశీలించారు. కాలువల పైన రోడ్ల పైన ఉన్న ఆక్రమణలను జెసిపి ద్వారా తొలగించారు. కాలువలు శుభ్రం చేసేందుకు వీలుగా ఉంచాలని, కాలువల పై నాపరాళ్ళు, దుకాణాలు వంటివి పెట్టి ఆక్రమణలు చేయవద్దని స్థానికులకు సూచించారు. ఆ ప్రాంతంలో ఉన్న పనిచేయని చేతిపంపులను వెంటనే రిపేరు చేసి వాడుకలోకి తీసుకురావాలని సిబ్బందిని ఆదేశించారు. దానితోపాటు ఆయా వీధులలో వెలుగని విద్యుత్ దీపాలను రిపేర్ చేయించారు. కాలువలలో పూడిక తీయించి, బ్లీచింగ్ చల్లించారు. పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం వహించవద్దని, చెత్త సేకరణ సక్రమంగా జరిగే విధంగా చూడాలని చెత్తను ఎప్పటికప్పుడు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని పారిశుద్ధ్య సిబ్బందికి సూచించారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ గుమ్మడి ప్రసాద్, ఏఈ కళ్యాణ్ ,సచివాలయ సెక్రటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు అండగా ప్రభుత్వం - కలెక్టర్





**బాపట్ల బ్యూరో ఫిబ్రవరి 11 లక్ష్యం న్యూస్:**
మోటార్ బైక్ పై మృతదేహాన్ని తరలించిన సంఘటనలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పూర్తి వివరాలు సేకరించి ప్రభుత్వపరంగా వారికి ఆలంబనగా నిలిచారు.వివరాల్లోకి వెళితే మంగళవారం బాపట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెంది మృతదేహం తరలింపుకు డబ్బులు లేక ద్విచక్ర వాహనం పైనే మృతదేహాన్ని తరలించిన హృదయ విదారక సంఘటన జిల్లా కలెక్టర్ ను సైతం కదిలించింది. బుధవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రభుత్వ పరంగా అందించవలసిన సహకారాన్ని అందించారు. అంతేకాక వారికి ఏ అవసరం వచ్చినా నేరుగా తనను సంప్రదించవచ్చు అని సమస్యను వెంటనే పరిష్కరిస్తానంటూ భరోసా ఇచ్చారు. మంగళవారంగుండెపోటుతో మృతి చెందిన కర్లపాలెం మండలం చింతాయపాలెం పంచాయతీ రాళ్లచెరువు సమీపంలో నివాసం ఉంటున్న నిరుపేద నక్కా నాగేశ్వరరావు కుటుంబాన్ని జిల్లా కలెక్టర్ బుధవారం పరామర్శించారు. రాళ్లచెరువు సమీపంలో గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న ఎస్టీ యానాది కుటుంబాల నివాస ప్రాంతాలను బుధవారం ఆయన పరిశీలించారు. నాగేశ్వరరావు మృతితో రోదిస్తున్న ఆ కుటుంబాన్ని ఓదార్చారు. ఆ కుటుంబంతో కొంత సమయం గడిపారు. వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. నిరుపేద కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఆ కుటుంబానికి రెడ్ క్రాస్ సంస్థ ద్వారా నిత్యవసర సరుకులు, దుస్తులు, ఒక బస్తా బియ్యం, కూరగాయలు, కిచెన్ కిట్లు, దుప్పట్లు, రగ్గులు, టార్పాలిన్ పట్టలను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. మిగిలిన నాలుగు కుటుంబాలకు కిచెన్ కిట్లు, దుప్పట్లు, రగ్గులు, టార్పాలిన్ పట్టలను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. పంట కాల్వలో చేపలు వేట, పొలాలలో ఎలుకలు పట్టి జీవనం సాగించే నాగేశ్వరరావుకు రోజుకు రూ.300 ల నుంచి రూ.400లు సంపాదించే వాడని కుటుంబ సభ్యులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కాల్వ గట్టు సమీపంలోనే గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నట్లు వివరించారు. ఇద్దరు కుమార్తెలకు వివాహం చేయగా, కుమారుడు నాగేంద్రబాబు డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యనభ్యసిస్తున్నాడని ఆయనకు చెప్పారు. గుండె పోటు రావడంతో మృతి చెందడం, వైద్యం కొరకు ఆసుపత్రికి, పేదరికంతో ద్విచక్ర వాహనంపై తరలింపుపై ఆయన ఆరా తీశారు. ఏ సమస్య వచ్చినా, ఇబ్బంది వచ్చినా,... నేను మీకు ఉన్నాను... నేరుగా కలెక్టర్ దృష్టికి తీసుకురావచ్చు, ఫిర్యాదు చేయవచ్చని ఆయన కోరారు. మృతి చెందిన నాగేశ్వరరావు మరణ ధ్రువీకరణ పత్రాన్ని సదరు కుటుంబ సభ్యులకు అందజేశారు. వితంతు పింఛన్ మంజూరు చేస్తామని తెలిపారు. ఆ కుటుంబాలకు నివాస స్థలాలు, గృహాలు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఆయన వెంట ఆర్డిఓ పి గ్లోరియా, జిల్లా ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి అబ్బులు, తహసిల్దార్ శ్రీదేవి, తదితరులు ఉన్నారు.

# పవర్ లిఫ్టింగ్ లో ఎల్.బి.ఆర్.సి.ఇ విద్యార్థుల ప్రతిభ




**మైలవరం,ఫిబ్రవరి :11 (లక్ష్యం ప్రతినిధి)**
ఈ నెల 8-2-2026 న అమరావతి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉమ్మడి కృష్ణా & ఎన్ .టి.ఆర్ జిల్లా పవర్ లిఫ్టింగ్ పోటీలు గుడివాడ , ఎన్ .టి.ఆర్ స్టేడియం లో ర్నమెంట్స్ నిర్వహిం,చడం జరిగింది. ఇందులో భాగంగా యల్.బి.ఆర్.సి. ఈ, ఈ. సి .ఈ విద్యార్థి వెంకట పూర్ణ చంద్ర 50ఎస్త్రల విభాగాలలో 330 kgల బరువు ఎత్తి గోల్డ్ మెడల్ మరియు AI ÊDS .విద్యార్థి సాయి తేజ్ రెడ్డి 59ఎస్త్రల విభాగాలలో 240 ఎస్త్రల బరువు ఎత్తి కాంస్య పతకం మరియు బి.సాయి ప్రసాద్ నాయిక్ 84 ఎస్త్రల విభాగాలలో 300 ఎస్త్రల బరువు ఎత్తి రజత పతకం సాధించారు. వెంకట పూర్ణ చంద్ర ఈ నెల 13 వ తేదీన కర్నూల్ లో అమరావతి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ 3తీసూ్రా స్టేట్ ఆధ్వర్యంలో నిర్వహించే పోటీలలో పాల్గొంటారని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావుతెలిపారు . ఈ సందర్భంగా మెడల్స్ సాధించిన విద్యార్థుల్నీ, వాళ్ళకి ట్రైనింగ్ ఇచ్చిన జిమ్ కోచ్ శ్రీ.ఎస్ .నటరాజ్ ను మరియు ఫిసికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డా.రాజ్ కుమార్ లను కళాశాల ప్రెసిడెంట్ శ్రీ.జి.శ్రీనివాస రెడ్డి ,ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు అభినందించార

## మహా శివరాత్రి తిరుణాలకి ముస్తాబైన

# వెల్వడం బాల కోటేశ్వర స్వామి దేవాలయం











**మైలవరం,ఫిబ్రవరి: 11 (లక్ష్యం ప్రతినిధి )**
మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని మండలంలోని వెల్వడం గ్రామంలో ఉన్న బాల కోటేశ్వర స్వామి దేవాలయం నూతన శోబగులుదిద్దుకుంది. ఈ నెల 15-02-2026 ఆదివారం నుండి మూడు రోజులపాటు జరిగే తిరుణాలకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయానికి ఎంతో ఘనమైన వైభవం ఉంది. సుమారు 200 సంవత్సరాల క్రితం నాటి గ్రామ పెద్ద యరమల కొండారెడ్డి, జ్వాలాంబిక ల కుమారుడు యరమల కృష్ణారెడ్డికి శ్రీ బాల కోటేశ్వర స్వామి కలలో దర్శనమిచ్చి గ్రామ శివారు చెరువు లోని కొండమీద తన ఆలయాన్ని నిర్మించాల్సిందిగా వాక్కు ఇవ్వడంతో 1.5 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఆలయ నిర్మాణం జరిగిందని గ్రామ పెద్దలు చెబుతున్నారు. ఆనాటి నుండి నేటి వరకు కృష్ణారెడ్డి వంశీకులు ఇక్కడ తిరు నాళ్ళునిర్వహించడం ఆనవాయితీగా మారింది. వారిని అయ్యవార్లు అని పిలుచుకొంటారు. ఈ గుడి పూజా కార్యక్రమాల కోసం కొంత పొలం కూడా ఉంది. కోటప్ప కొండ తిరునాళ్ల ఎంత ప్రసిద్ధి కలదో వెల్వడం తిరునాళ్లకుకూడా అంత పేరు కలదు అంటే అందులో అతిశేయోక్తి లేశమాత్రం కూడా లేదు. తిరువూరు, గంపలగూడెం, రెడ్డిగూడెం, విస్సన్నపేట, తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల నుంచి కోరిన కోర్కెలు తీరిన వాళ్ళు బళ్ళు, ప్రభలు కట్టుకొని వెల్వడం తిరునాళ్లకు వచ్చి ముడుపులు చెల్లించుకునే వారిని చరిత్ర చెబుతుంది.

ఆలయం సమీపంలో దివంగత లక్కిరెడ్డి పాపులమ్మ, లక్ష్మి రెడ్డి గార్లు కోనేరు తవ్వించారు. ఈ కోనేటిలోనే చనిపోయిన వారి జ్ఞాపకార్థం పూల తెప్పలు, మైల తెప్పలు వదిలి కోనేటి స్నానం ఆచరించి దైవదర్శనం చేసుకొంటారు. స్నానం అనంతరం దుస్తులు మార్చుకోవడానికి తలపరెడ్డి వెంకటేశ్వర రెడ్డి గారు ఒక షెడ్ నిర్మించారు. ప్రస్తుతం కోనేరు బాగోగులు లకిరెడ్డి బాలి రెడ్డి సోదరుల పర్యవేక్షణలోనే జరుగుతున్నాయి. కోనేటికి చేరువలో చిన్న వినాయకుని గుడిని 2008 లో జయప్రకాశ్ రెడ్డి గారు నిర్మించారు. మహా శివరాత్రి పర్వదినాన్ని బాల కోటేశ్వర స్వామి తిరునాళ్లగా లకిరెడ్డి బాలి రెడ్డి సోదరుల ఆధ్వర్యంలో ఎంతో వేడుకగా జరుపుతుంటారు. ఆలయానికి రంగులు వేయించి విద్యుత్ దీపాలంకరణ చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా రోడ్లు, విద్యుత్, తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నారు. కోనేటి వద్ద మహిళలు స్నానాలు ఆచరించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్.ఏస్.ఎస్ యూనిట్ మరియు ఎన్. సి. సి క్యాడెట్స్, వాలంటీర్లు భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అడుగడుగునా పోలీస్ డిపార్ట్మెంట్ వారికి తోడుగా నిలుస్తారని అలాగే రెవెన్యూ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వాళ్ళు కూడా వారి సేవలు అందజేస్తారని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మైలవరం సబ్ బ్రాంచ్ సెక్రటరీ & ట్రెజరర్, బాల కోటేశ్వర స్వామి యువజన సంఘం నాయకుడు గూడూరు నాగి రెడ్డి తెలియజేసారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం లకిరెడ్డి జయప్రకాశ్ రెడ్డి గారు 15-02-2026 రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. 2002లో లకిరెడ్డి బాలి రెడ్డి సోదరులు జయప్రకాశ్ రెడ్డి అన్నపూర్ణమ్మ దంపతుల సౌజన్యంతో 40 లక్షలతో ఆలయాన్ని సువిశాలంగా సుందరంగా తీర్చిదిద్దారు. జయప్రకాశ్ రెడ్డి గారు స్వామి వారి కళ్యాణం నిర్వహించే మండపం జీర్ణోద్ధరణ కావడంతో నూతన కల్యాణ మండపాన్ని నిర్మించి ఇచ్చారు. దుంపా వెంకటేశ్వర రెడ్డి గారు కల్యాణ మూర్తుల ఊరేగింపు కోసం రథం తయారుచేయించి ఇచ్చారు. అలాగే రథాన్ని ఉంచడానికి మండపం కుడా నిర్మించి ఇచ్చారు. గ్రామానికి చెందిన దివంగత తలపరెడ్డి నారాయణరెడ్డి జ్ఞాపకార్థం సతీమణి భారతమ్మ ఈ ఆలయంలో నవగ్రహ మూర్తుల విగ్రహాలను ఏర్పాటు చేశారు. దివంగత శీలం శివారెడ్డి స్మారక విశ్రాంత మందిరాన్ని ఆయన కుమారుడు వెంకట రవీందర్ రెడ్డి నిర్మించారు. యరమల సత్య నారాయణ రెడ్డి, శంకర్ రెడ్డి సోదరులు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు కళా మండపాన్ని 2005 లో నిర్మించారు. వారే అఖండహారతి మండపాన్ని 2024లో నిర్మించారు. లకిరెడ్డి చిన్న పుల్లా రెడ్డి గారు వినాయక గుడిని, వెల్లంకి శ్రీను నాగమయ్య గుడిని నిర్మించారు. కుడుముల కోటి రెడ్డి, బయ్యన శ్రీనివాస రావు ఆధ్వర్యంలో తారు రోడ్లు 2024లో నిర్మించారు. తిరుణాలకు వెళ్లే భక్తులకు ఇబ్బంది కలగకుండా తారు రోడ్ ను వెడల్పు చేసారు. డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి గారి కోటి రూపాయల వితరణతో ఎప్పటినుండో మట్టి రోడ్ గా ఉన్న తోలుకోడు బైపాస్ వరవకట్ట బజారు రోడ్ ను సిమెంట్ రోడ్ గా వేయడం జరిగింది. కీర్తిశేషులు లకిరెడ్డి విశ్వనాథ రెడ్డి గారి మనుమడు లకిరెడ్డి విస్సు జ్ఞాపకార్థం వారి తల్లీదండ్రులైన లకిరెడ్డి పుల్లారెడ్డి, నాగేంద్రమ్మ గారు శ్రీ బాలకోటేశ్వరస్వామి మండపం నిర్మించారు. వారి ఆధ్వర్యంలోనే పడమటి చెరువుకట్ట ను పటిష్ట పరిచి తారు రోడ్ నిర్మించారు. ఇంకా చాలా మంది ప్రవాసాంధ్రులు తిరునాళ్ల కు విచ్చేసే భక్తులకు అనేక సౌకర్యాలు కల్పించారు. పలువురు దాతలు పులిహార, చెక్కర పొంగలి, మంచినీరు, మజ్జిగ పంపిణీ చేయడానికి పూను కొంటున్నారు. వెల్వడం గ్రామానికి చెందినవారు అత్యధికంగా ప్రవాసాంధ్రులుకావడంతో ప్రతి ఏడాది అమెరికాలో ఉన్నటువంటి సుమారు 50మంది వరకు వెల్వడం గ్రామానికి చేరుకొని పండు గను అత్యంత వైభవంగాజరుపుతారు. మైలవరం పరిసర ప్రాంతాల నుంచి కూడా భక్తులు ప్రభలు కట్టుకొని శివరాత్రికి స్వామి వారి దేవాలయం చుట్టూ ప్రదక్షిణాలు చేసి మొక్కులు తీర్చుకుంటారు. పిల్లలు కలగని దంపతులు అంగప్రదిక్షిణలు చేస్తారు. అలాగే పాడి పశువులను కూడా గుడి చుట్టూ ప్రదక్షిణ చేయిస్తారు. మొదటి పంటను గుడి గంటలకు కడతారు. ఇక్కడ మొక్కుకొని ఎందరో అమెరికా వెళ్లి గొప్పవారు అయ్యారు. మొక్కుబడుల్లో భాగంగా పెళ్లిళ్లు, అన్నప్రాసనలు నిర్వహించుకొంటారు. అంగరంగ వైభవంగా కార్తీక మాసంలో కార్తీక దీపోత్సవం నిర్వహిస్తారు. స్వామివారికి నిత్యం దూప దీప నైవేద్యాలు జరుపుతారు. శివరాత్రికి వెల్వడం గ్రామానికి ఒక ప్రత్యేకత ఉంది. గ్రామమంలోని తిరుణాలకు వెళ్లే ఉత్తరపు బజారులోని అన్ని ఇళ్లను శుభ్రపరచుకొని సున్నాలు, రంగులు వేయించి విద్యుత్ అలంకరణగావించి సిద్ధం అవుతారు. కుటుంబసభ్యులందరు నూతన దుస్తులు ధరిస్తారు. బంధువులందరూ విచ్చేసి బాలకోటేశ్వర స్వామి తిరుణాలను కనులపండుగగా జరుపుకొంటారు.



**మూడు రోజులు ఉత్సవాలు**

బాల కోటేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి తిరునాళ్లు 15-02-2026 ఆది వారం నుంచి మూడు రోజులపాటు దేవుని చెరువులోని మైదాన ప్రాంతంలో జరగనున్నాయి. మొదటి రోజు ఉత్సవ విగ్రహాలను గ్రామంనుండి ఊరేగింపుగా బాలకోటేశ్వర స్వామి గుడికి చేర్చడంతో ప్రారంభమవుతాయి. ఉదయం 04 గంటలకే మూల విరాట్ కు అభిషేకాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. పెద్ద కోనేటి లో స్నానాలు చేసి పితృ తర్పణాలు వదులుతారు. 15వ తేదీ రాత్రి ఒంగోలు జాతి ఎడ్లబండితో ప్రబల ఊరేగింపు చూసి తీరాల్సిందేగాని చెప్పనలవికాదు. బాలకోటేశ్వరస్వామి యువజన సంఘం ఆధ్వర్యంలో మొదటి ప్రభ బండి రంగు రంగుల విద్యుత్ దీపాలంకరణ తో ఊరేగింపు జరుగుతుంది. ఇందులో డప్పులు, కనకతప్పెటలు, సన్నాయి బ్యాండ్ మేళం, కోలాటం, కాళికా నృత్యం, ఇంకా అనేక రకాల కళారూపాలతో కార్యక్రమాలతో ప్రభోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుంది. ప్రవాసాంధ్రులు తుళ్లూరి శ్రీనివాసాచారి & ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో సొసైటీ సెంటర్ నుండి రెండవ ప్రభ కూడా భారీ ఊరేగింపు తో తిరుణాలకు తరలివెళుతుంది. ఇందులో కూడా పాలకొల్లు బ్యాండ్ మేళం, తీన్మార్, రుంజా మేళా, భద్రాచలం వారి కోయ డాన్స్, కళ్ళు మిరుమిట్లుగొలిపే బాణాసంచా వెలుగులు, చెక్క భజనలు, బుట్ట బొమ్మలు, తెలంగాణ బోనాల డాన్స్, కోబ్రా డాన్స్, ఏలూరు వారి డాన్స్ మ్యూజికల్ నైట్ తో అత్యంత ఘనంగా గ్రామ ఊరేగింపు జరగబోతుందని తుళ్లూరి శ్రీనివాసాచారి & ఫ్రెండ్స్ తెలియజేసారు. 16 వ తేదీన స్వామి వారి కళ్యాణం మరియు రథం ఊరేగింపు, అఖండ హారతి, కూచిపూడి, భరతనాట్యం, పౌరాణిక నాటకాలు మొదలైన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. తిరునాళ్ల మూడు రోజులు గుడి పరిసరాలలో వ్యాపారస్తులు అనేకరకాలైన దుకాణాలు పెట్టుకొంటారు. చెఱుకుగెడలు, మిఠాయిలు, ఖర్జురా పండ్లు విరివిగా అమ్ముడవుతాయి. పిల్లలకు, పెద్దలకు అనేకరకాలైన వినోద కార్యక్రమాలు ఉంటాయి. ఈ తిరునాళ్ల వేసవి ప్రారంభంలో వస్తుంది కావునా నీటిని చల్లగా ఉంచే తాబేటి కాయలు (బుర్రకాయలు) కొనుకొంటారు. 17-02-2025 ముందుగా గ్రామ ప్రభలను, చివరగా ఉత్సవ విగ్రహాలను గ్రామోత్సవం నిర్వహించి అయ్యవార్ల మండపంలోకి చేరుస్తారు. గ్రామోత్సవంలో అయ్యవార్ల ఆధ్వర్యంలో నార్జములు అని చిన్న చిన్న శూలములతో శరీరంలో పొడుచుకొని శివుణ్ణి ఆరాధించడం విభూధిపండు తో ఎటువంటి గాయాలుకాకుండా చేయడం ఈ గ్రామ తిరునాళ్ల ప్రత్యేకత. ఇంతటితో మూడు రోజుల తిరునాళ్ల ముగుస్తుంది. వెల్వడం గ్రామంలో ఈనాటి కాలంలో అంతా గ్రానైట్ తో నిర్మించిన ఆధునిక శివాలయం గా పేరొందిన శ్రీ విజయలక్ష్మీ వెంకట పరమేశ్వరాలయం నందు కూడా మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని ఇప్పటికే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యములు ఏర్పాటు చేశామని లకిరెడ్డి బాలిరెడ్డి గారి సోదరులు శ్రీ లకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డితెలిపారు.

ఈ తిరుణాలకు మూడు రోజులలో వివిధ ప్రాంతాల నుండి సుమారు 5 లక్షల మందికి పైగానే భక్తులు వస్తుంటారు అని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మైలవరం సబ్ బ్రాంచ్ సెక్రటరీ & ట్రెజరర్, బాల కోటేశ్వర స్వామి యువజన సంఘం నాయకుడు గూడూరు నాగి రెడ్డి తెలియజేసారు.

# డా.ఆకుమళ్ళ. నాని గారు చేతులు మీదగా పేషంట్స్కి అన్నదానం

**విజయవాడ ఫిబ్రవరి 11 లక్ష్యం న్యూస్**
డా.వై.యస్.రవి బాబు గారు ఆహ్వానం మేరకు ఈ రోజు విజ యవాడ ప్రసాదం పాడు డా.వై.యస్.రవి బాబు హాస్పిటల్ నందు నిత్య అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథి గా యంగ్ అండ్ డైనమిక్ లీడర్ ఉభయ రాష్ట్రాల యం.బి.సి.గౌరవ అధ్యక్షులు, గ్రామీణ ఆరోగ్య వైద్యుల సంక్షేమ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సేవారత్న డా.ఆకుమళ్ళ. నాని పాల్గొని అన్నదాన వారి చేతులు మీదగా కార్యక్రమాన్నిప్రారంభించారు.అన్నం పరబ్రహ్మస్వరూపం అని మానవత్వంతో డాక్టర్ వై. ఎస్. బాబు వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగే నిత్య అన్న ప్రసాద వితరణకు ముఖ్య అతిథులుగా ఆహ్వానించటం చాలా గర్వంగా ఉందన్న డాక్టర్ ఆకుమళ్ల నాని,అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా, ఆయన మాట్లాడుతూ పోషక విలువలతో కూడిన ఈ అన్నప్రసాద వితరణ ప్రతి రోజు శుచిగా,మంచి వాతావరణం లో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే పేషెంట్లకు అందించాడం పట్ల జిల్లా వాకర్స్ డిప్యూటీ గవర్నర్ డాక్టర్ వై ఎస్ బాబు,క్లబ్ అధ్యక్షురాలు విజయ



దుర్గా పావని లను అభినందించారు.ఈ కార్యక్రమం లో జిల్లా వాకర్స్ పి ఆర్ ఓ కొండాయ గుంట రాము పాల్గొన్నారు..తదనంతరం డా.ఆకుమళ్ళ. నాని ని ఘనంగా సత్కరించారు.

## జిల్లాలో రెవెన్యూ అంశాలపై పట్టు సాధించి రెవెన్యూ రికార్డులను

# పటిష్టపరిచి సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం ఫిబ్రవరి 11 లక్ష్యం న్యూస్

బుధవారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్ తో కలసి రెవెన్యూ అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించి రెవెన్యూ క్లినిక్, అధికారాల వినియోగం ,22 ఏ కేసుల పరిష్కారం, రీ సర్వే, జాయింట్ ఎల్ పి ఎం, పిజిఆర్ఎస్ మీకోసం, ఐవిఆర్ఎస్ ప్రజా స్పందన, ఈ కేవైసీ, పట్టాదారు పాసు పుస్తకాలు,కోర్టు కేసులు, సీనియర్ సిటిజెన్లు, ఎన్నికల అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ వివాదాలకు సంబంధించి రెవెన్యూ అంటేనే రికార్డులను పరిశీలించి అన్ని విధాల విచారించి నిర్ణయం తీసుకొని దానికి అనుగుణంగా ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. రీ సర్వేలో తప్పులు చేస్తే చారిత్రాత్మక తప్పులుగా నిలిచిపోతాయని గుర్తించుకొని చాలా జాగ్రత్తగా తప్పులు లేకుండా రీ సర్వే చేయాలన్నారు. రీ సర్వేకు సంబంధించి జరిగే గ్రామ సభలకు తహసీల్దార్లు తప్పనిసరిగా హాజరై స్పీకింగ్ ఉత్తర్వులను ఇవ్వాల్సి ఉందన్నారు. అయినప్పటికీ కొందరు అలా చేయడం లేదన్నారు. ఇకనైనా ఈ విషయం తీవ్రంగా పరిగణించి అలా కాకుండా చూడాలన్నారు. రెవిన్యూ డివిజనల్ అధికారులు మండలాల్లో సర్వే సిబ్బంది వీఆర్వోలతో సమావేశం నిర్వహించి వివరాలు సేకరించాలన్నారు. రీ సర్వేలో విస్తీర్ణం 5 శాతానికి మించినప్పుడే ఇరువురి సంబంధిత భూహక్కుదారులతో మాట్లాడి జాగ్రత్తగా భూముల పరిష్కారం చేయాలన్నారు. రెవెన్యూ క్లినిక్ లలో వచ్చే అర్జీలపై పద్ధతి ప్రకారం సరైన చర్యలు తీసుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి అర్జీని సరైన అవగాహన చేసుకోకుండా ఆలోచన చేయకుండా పిజిఆర్ఎస్ మీకోసం లో పోస్ట్ చేస్తున్నారని, అది సరైనది కాదని స్పష్టం చేశారు. దీనివలన ప్రజలతోపాటు రెవెన్యూ సిబ్బందికి ఇబ్బంది ఉంటుందన్నారు. అర్జీ పరిష్కారం కాకపోవడమే కాకుండా సమయం కూడా వృధా అవుతుందన్నారు. సరైన అవగాహన చేయకుండా సమస్య పరిష్కారం కానందున మరల అర్జీలు పెట్టడం మొదలవుతుందన్నారు. రెవెన్యూ క్లినిక్ ల ఏర్పాటు ప్రధాన లక్ష్యం ఎట్టి పరిస్థితుల్లోనూ దెబ్బతినకూడదన్నారు. రెవెన్యూ క్లినిక్ లో వచ్చే అర్జీలను సేవా పోర్టల్ లో నమోదు చేసి తగిన విధంగా పరిష్కరించాలన్నారు. జిల్లాలో రెవిన్యూ క్లినిక్ లకు సంబంధించి విశ్లేషించగా 73 అర్జీలు రాగా అందులో 47 అర్జీలను సేవ పోర్టల్ లో పెట్టలేదన్నారు. దీనివలన అవన్నీ మరల వచ్చే అవకాశం కల్పిస్తున్నారన్నారు. సేవలకు సంబంధించి, ఓ ఆర్ సి ఎం ఎస్ కు సంబంధించి అర్జీలకు కాకుండా మిగిలినవి పిజిఆర్ఎస్ మీకోసం లో పోస్ట్ చేయాలన్నారు 22 ఏ నిషేధిత జాబితా నుండి తొలగించే అంశాన్ని అర్జీలను సేవల పోర్టల్ లో పెట్టాలి గాని, పీజీఆర్ఎస్ మీకోసం లో పెట్టకూడదన్నారు.

రీ సర్వే చేసినప్పుడు భూముల విస్తీర్ణంలో ఎకరాకు 5 శాతం మించి ఉంటేనే ప్రభుత్వ సర్కులర్ ప్రకారం తగిన చర్యలు తీసుకొని సరిచేయాలన్నారు. పక్కనున్న రైతులకు అర్హతకు మించి భూమి రికార్డు అయి ఉంటే ఇద్దరి ఒప్పందం తో సరి చేయాలన్నారు. గ్రామ కంఠం ప్రభుత్వ భూమని దాన్ని సబ్ డివిజన్ చేయలేమన్నారు. అయితే భూ పరిపాలన ముఖ్య కమిషనర్ కార్యాలయానికి ఈ ఆఫీస్ ద్వారా వేరుగా ప్రతిపాదనలు పంపించాల్సి ఉంటుందన్నారు. రికార్డ్ ఆఫ్ రైట్స్ ఆర్ఓఆర్ లో ఏమైనా అనుమానాలు ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలన్నారు తొందరపడి నిర్ణయం తీసుకోరాదని స్పష్టం చేశారు. భూమిపై ఎవరు ఉంటే వారికి హక్కు కాదని రికార్డుల ప్రకారంఉండాలన్నారు. దున్నే ప్రతి భూమికి ఒక సర్వే నంబరు తప్పనిసరిగా ఉండాలని, సాదా బైనామా విధానంలో దున్నే వారి పేరు విచారించి నిర్ధారించి రికార్డులో నమోదు చేయాలన్నారు. భూమి బదిలీ చేయుటకు నిర్ణయం అధికారం గుర్తుపెట్టుకోవాలన్నారు. భూహక్కుదారులతో మాట్లాడి ప్రతి నిర్ణయానికి తప్పనిసరిగా ఉత్తర్వులు ఉండాలన్నారు. ఉత్తర్వులు ఎఫ్ఎంబి ఒకటిగానే ఉండాలన్నారు. జాయింట్ ఎల్ పి ఎం ఉంటే పద్ధతి ప్రకారం అవగాహన లేకుండా చేస్తే సమస్య వస్తుందన్నారు. సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ 4 వ విడత రీ సర్వే కార్యక్రమంలో గ్రౌండ్ ట్రూతింగ్ దశలవారీగా జరుగుతోందని అందుకు సంబంధించిన నివేదికలు ప్రతిరోజు ఆర్డీవోలు తప్పనిసరిగా పంపించాలన్నారు. భూముల సబ్ డివిజన్ చేసే విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఈ ఆఫీస్ ద్వారా దస్త్రాన్ని నడపాలన్నారు. వెబ్ ల్యాండ్ లో ఆ వివరాలు నమోదు చేయాలన్నారు. తిరస్కరించిన వాటికి సంబంధించి క్యాటగిరి వారీగా కారణాలు రాయాలన్నారు. వెబ్ ల్యాండ్ లో తేడాలుంటే అప్పీలు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలపాలన్నారు. ప్రభుత్వ భూమి ప్రైవేటు భూమి అతుక్కుని ఉంటే దాన్ని విభజించేందుకు అవకాశం త్వరలో రానుందన్నారు. ఇందుకోసం పాత సర్వే నెంబరు, తదితర వివరాలు ఈ ఆఫీస్ ద్వారా పంపించాలన్నారు. భూ నక్ష పోర్టల్ కు సంబంధించి దశల వారి కరెక్షన్ కు దస్త్రం సరి చేయుటకు సర్వే భూ రికార్డుల ఏడి ద్వారా తహసిల్దార్లు దస్త్రాన్ని తనకు పంపించాలన్నారు. అనాధీన భూములు చుక్కల భూముల చట్ట ప్రకారం సవరణ చేయాలన్నారు. వెబ్లాండు పోర్టల్ తో పాటు సంబంధిత డాక్యుమెంట్లు పరిశీలించిన తర్వాతనే ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. పి జి ఆర్ ఎస్ మీ కోసం అర్జీలలో 3 శాతం అర్జీలు గడువు దాటి పరిష్కరిస్తున్నారని, 10 శాతం అర్జీలు మరల వస్తున్నాయన్నారు. అర్జీల పరిష్కారంలో నాణ్యత ప్రమాణాలు విధిగా పాటించాలన్నారు ఉయ్యూరు డివిజన్లో ఎక్కువగా అర్జీలు ఒకే అంశంపై మరలా వస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చే అర్జీలకు ఆలస్యం చేయకుండా పరిష్కారం చూపాలన్నారు. జిల్లా మొత్తంలో 429 అర్జీలు మరల (రీ ఓపెన్) వచ్చాయని, అందులో ఒక్కొ ఆర్డిఓకు 100కు పైగా అర్జీలు ఉన్నాయన్నారు. ఇంటి స్థలం ఇవ్వకుండానే పౌరులు లబ్ధి పొందినట్లు చూపడం సరికాదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలువురు తహసీల్దారులు వివిధ అంశాలపై లేవనెత్తిన అనుమానాలను జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సమావేశంలో కేఆర్ఆర్సి ఎస్డిసి శ్రీదేవి గుడివాడ ఉయ్యూరు ఆర్డిఓలు జి బాలసుబ్రమణ్యం బిఎస్ హేలా షారోన్, సర్వే భూమి రికార్డుల ఏడి లక్ష్మణ్ , పలువురు తహసిల్దారులు, డీటీలు, సర్వేయర్లు తదితర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన కానిస్టేబుల్ రామకృష్ణ

మాచర్ల లక్ష్యం ప్రతినిధి :

విజయపురి సౌత్ స్పెషల్ బ్రాంచ్‌కు చెందిన కానిస్టేబుల్ రామకృష్ణ జాతీయ స్థాయిలో ప్రతిభను చాటారు. ఆయన జాతీయ స్థాయి బ్రిస్క్‌వాక్ పోటీల్లో రెండో స్థానంలో నిలిచి ఈ ఘనత సాధించారు. ఈ సందర్భంగా బుధవారం మాచర్ల పట్టణంలోని హనుమాన్ జిమ్‌లో రామకృష్ణకు ఘన సన్మానం నిర్వహించారు. వెయిట్ లిఫ్టింగ్ కోచ్‌లు రాచమంటి శివకేశవ్ యాదవ్, ఆదివిష్ణు యాదవ్‌లు శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. రామకృష్ణ చూపుతున్న క్రమశిక్షణ, పట్టుదల యువతకు ఆదర్శంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. సన్మాన కార్యక్రమంలో మాట్లాడిన రామకృష్ణ


రామకృష్ణని సన్మానిస్తున్న దృశ్యం

తన విజయానికి కోచ్‌ల శిక్షణ, మార్గదర్శకత్వమే ప్రధాన కారణమని తెలిపారు. క్రమబద్ధమైన సాధన, శారీరక దృఢత్వం, మానసిక ధైర్యం వల్లే ఈ విజయాన్ని సాధించగలిగానని చెప్పారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కూడా తన లక్ష్యంగా పెట్టుకన్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, వెయిట్ లిఫ్టర్లు కందుకూరి హైమావతి, పప్పుల మల్లికార్జున యాదవ్‌తో పాటు పలువురు క్రీడాభిమానులు, జిమ్ సభ్యులు పాల్గొన్నారు. పాల్గొన్నవారు రామకృష్ణకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ప్లాన్ ను ఉల్లంఘిస్తే నిర్మాణదారులపై చర్యలు

గుంటూరుఫిబ్రవరి 11 (లక్ష్యం న్యూస్)

నగరంలో జీఎంసి నుండి అనుమతి పొందిన ప్లాన్ మేరకే నిర్మాణాలు జరగాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. బుధవారం ఇన్నర్ రింగ్ రోడ్, అమరావతి రోడ్, ప్రశాంతి నగర్, నెహ్రూ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, ఇన్నర్ రింగ్ రోడ్ లో ప్లాన్ కి అనుగుణంగా భవనం నిర్మాణం లేకపోవడంపై సంబందిత టిపిబిఓ రామకృష్ణకి షోకాజ్ నోటీసు జారీ చేయాలని సిటి ప్లానర్ ని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డ్ సచివాలయాల వారీగా నూతన నిర్మాణాలు జరిగే సమయంలోనే ప్లానింగ్ కార్యదర్శులు, అధికారులు నిర్దేశిత ప్లాన్ మేరకు జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. బహుళ అంతస్తు భవనాలు సెట్ బ్యాక్స్, ర్యాంప్ లు, గ్రీనరీకి కేటాయింపు, డ్రైనేజి కనెక్షన్ వంటి నిబందనలు ఖచ్చితంగా పాటిస్తేనే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే ప్లానింగ్ కార్యదర్శులు ఎల్ఆర్ఎస్, బిపిఎస్ ల దరఖాస్తులను త్వరగా క్లియర్ చేయాలన్నారు. నెహ్రూ నగర్ రైల్వే గేటు దగ్గర డ్రైన్ నిర్మాణ పనుల కోసం మార్కింగ్ జరిగిన ప్రాంతాల్లో ప్రభావితమయ్యే వారిలో అర్హులకు ప్రభుత్వ లే అవుట్లలో స్థలాలు కేటాయించాలని సిటి ప్లానర్ ని ఆదేశించారు. 3 వంతెనల దగ్గర డ్రైన్ ని పరిశీలించి, వర్షం నీరు నిల్వకుండా శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోనున్నామన్నారు. వసంతరాయపురం రోడ్ విస్తరణ గూర్చి అడిగి, పూర్తి నివేదిక ఇవ్వాలని సిటి ప్లానర్ ని ఆదేశించారు. ప్రజారోగ్య కార్యదర్శులు, అధికారులతో మాట్లాడుతూ ప్రజలు ఇంటి వద్దనే నూరు శాతం వ్యర్థాలను తడిపొడిగా వేరు చేసి ఇచ్చేలా అవగాహన కల్గించాలన్నారు. క్లస్టర్, హోమ్ కంపోస్ట్ తయారీని ప్రోత్సహించాలన్నారు. పన్ను వసూళ్లపై మాట్లాడుతూ సచివాలయం పరిధిలో నూరు శాతం పన్ను వసూళ్లు కావాల్సిందేనన్నారు. అడ్మిన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ప్రత్యేక



దృష్టితో పన్ను వసూళ్లు చేయాలన్నారు. పర్యటనలో సిపి రాంబాబు, డిసిపి సూరజ్, ఏసిపి రెహ్మాన్, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి : రాచమడుగు వెంకటేశ్వర్లు

### - శ్రీ వాసవి సేవా సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా ఉపకరణాల పంపిణీ

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని శ్రీ వాసవి సేవా సంఘం అధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు. శ్రీ వాసవి సేవా సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 235 మంది విద్యార్థినులకు బుధవారం విద్యా ఉపకరణాలను పంపిణీ చేశారు. విద్యార్థినులకు పరీక్షల సమయంలో ఉపయోగపడే విధంగా ప్యాడ్లు, పెన్నులు, జామెట్రీ బాక్స్‌లు, నోట్‌బుక్స్ తదితర సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా రాచమడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఉన్నత విద్యే భవిష్యత్తుకు మార్గదర్శకమని తెలిపారు. విద్య అనేది జీవితాన్ని మార్చగల శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. రాబోయే పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు ధైర్యంగా హాజరై మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పేద,వెనుకబడిన వర్గాల విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడం తమ సంఘం లక్ష్యమని వెంకటేశ్వర్లు తెలిపారు. విద్యార్థులు సేవా సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి గోళ్ల వెంకట బాల జనార్ధనరావు, కోశాధికారి వెంకట నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఓబులశెట్టి నాసరయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడ్డగాళ్ళ ఉషారాణి, ఉపాధ్యాయులు పోలా మల్లికార్జునరావు, కృష్ణారెడ్డి, శ్రీలత, వీరకుమారి,



విద్యార్థినికి విద్యా ఉపకరణాల పంపిణీ చేస్తున్న వెంకటేశ్వర్లు

శివపార్వతి, రహిమూన్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థిని అభినందిస్తున్న అధ్యాపకులు

## జాతీయ స్థాయి క్రీడల్లో సెయింట్ ఆన్స్ విద్యార్థి ప్రతిభ

మాచర్ల లక్ష్యం ప్రతినిధి :69 వ జాతీయ స్థాయి జూనియర్ స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ పోటీలు చత్తీస్గఢ్ రాష్ట్రములోని బిలాస్పూర్ లో ఈ నెల 4 వ తేది నుండి 8 వ తేది వరకు సాఫ్ట్ బాల్ పోటీలు జరిగాయి. ఈ పోటిలలో భారతదేశంలోని 28 రాష్ట్రాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ జట్టు నుండి ఉమ్మడి గుంటూరు జిల్లా మాచర్ల లోని సెయింట్ ఆన్స్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థి మత్తే భోపెంద్ర కుమార్ పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరచినారని సెయింట్ ఆన్స్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ ప్రినిపాల్ సిస్టర్ తుమ్మా సుజాత తెలిపారు. ఈ సందర్భముగా పాఠశాలలో ప్రిన్సిపాల్ సిస్టర్ తుమ్మా సుజాత భూపేంద్ర కుమార్ ను అభినందించి మాట్లాడుతూ, రాష్ట్రానికి, పాఠశాలకు, తల్లితండ్రులకి మంచి పేరు తేవాలని, అలాగే చదువులో కూడా బాగా రాణించాలని రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకి ఇచ్చే ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉమ్మడి గుంటూరు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ పుణ్యాల సామంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆర్గనైజర్ సెక్రటరీ పుణ్యాల నరసింహారెడ్డి, మత్తే భోపెంద్ర కుమార్ కు ప్రత్యేకంగా అభినందనలు తెలియచేసి భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో ఆడాలని ఆకాంక్షించారు. పి ఈ టి మత్తే కుమార్, ఉపాధ్యాయులు కొమ్ము సంతోష్, మధురవాణి, శౌరి రాజు, వినేష్, నాగేశ్వర రావు, ప్రతాప్, రత్న ప్రకాష్, వెంకట్, ప్రేమ్ సుకీర్త్, వర ప్రసాద్, శ్రీనివాసరావు, కిరణ్, వర్షిని, మెర్సీ, అనుష, సబితా, శ్రీదేవి పలువురు భూపేంద్ర కుమార్ ను అభినందించారు.

## ప్రమాణస్వికర మహోత్సవము నకు ..



**ఈ కొండూరు, ఫిబ్రవరి :11( లక్ష్యం ప్రతినిధి )**

ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలిగా శ్రీమతి గద్దె అనురాధ చేయబోతున్న ప్రమాణ స్వికర మహోత్సవము నకు బయలుదేరిన ఆ కొండూరు మండల తెలుగు దేశం పార్టీ పీక్ల నాయక్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు

## సర్వీస్ ఛార్జీలను కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు చెల్లించాలి



**గుంటూరుఫిబ్రవరి 11( లక్ష్యం న్యూస్):** నగరపాలక సంస్థ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన సర్వీస్ చార్జీల బకాయిలు చెల్లించాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ తెలిపారు. బుధవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో వివిధ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల అధికారులతో సర్వీస్ చార్జీల వసూళ్లపై ప్రత్యేక సమావేశం అదనపు కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని సౌత్ సెంట్రల్ రైల్వే, పోస్టల్, సెంట్రల్ ఎక్సైజ్, ఇన్కంటాక్స్, మిలటరీ, నెహ్రూ యువ కేంద్రం, స్పైసెస్ బోర్డ్, సిటిఆర్ఐ స్టేషన్ వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలు 146 అసెస్మెంట్ల ద్వారా షుమారు రూ.37 కోట్లు సర్వీస్ చార్జీలు బకాయిలు ఉన్నాయని తెలిపారు. బకాయిల చెల్లింపుల సమన్వయం కోసం జీఎంసి డిప్యూటీ కమిషనర్లు, రెవెన్యూ అధికారులను డిపార్ట్మెంట్ల వారీగా కేటాయించాలని అదనపు కమిషనర్ కి తెలిపారు. ఆయా సంస్థలకు ఇప్పటికే డిమాండ్ నోటీసులు ఇచ్చామని, అందులో ఏమైనా సందేహాలు ఉంటే రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. అవసరమైన వాటిని రీ అసెస్ చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో రెవెన్యూ అధికారులు, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రోగులను ఆదుకోవడంలో ఎంతో ఆనందం

### - మచిలీపట్నం మానవతా కార్యదర్శి హసీంబేగ్



**మచిలీపట్నం ఫిబ్రవరి 11 లక్ష్యం న్యూస్**

మానవతా దృక్పథంతో రోగులను పేద విద్యార్థులను ఆదుకోవడంలో ఎంతో ఆనందం ఉంటుందని మచిలీపట్నం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ డా. హసీంబేగ్ అన్నారు. ఇంగ్లీషుపాలెం లో హసీంబేగ్ కార్యాలయంలో బుధవారం బైపాస్ హార్ట్ సర్జరీ చేయించుకున్న పెయింటర్ సయ్యద్ గౌస్ కు, ఆయన భార్య సుభాని బేగం కు నిత్యవసర వస్తువులు, దుస్తులు, నగదు రూ. 10వేలును అందజేశారు. మచిలీపట్నం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సంస్థ అధ్యక్షుడు జి కిషోర్ కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ రెండు నెలల్లో జర్నలిస్టులకు, సచివాలయ ఉద్యోగులకు మెగా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. రిజిస్ట్రారు కార్యాలయం వద్ద మొక్కలు నాటే కార్యక్రమం చేబడుతున్నామన్నారు. పదవ తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ఇస్తున్నామన్నారు. డా. హసీంబేగ్ మాట్లాడుతూ మచిలీపట్నం లో పేద విద్యార్థులకు క్యాన్సర్ రోగులకు కుష్టు వ్యాధిగ్రస్తులకు సేవలందిస్తున్నామన్నారు జిల్లా విద్యా నిధి కన్వీనర్ పి శ్రీరామ్ నేతృత్వంలో జిల్లాలో వివిధ మండలాల్లో పేద విద్యార్థులకు సాయం అందిస్తున్నామన్నారు. జిల్లా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కో కన్వీనర్ ముదిగొండ శాస్త్రి మాట్లాడుతూ త్వరలో స్టార్ స్కూలు వద్ద మెగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు.

## వశిష్ట రామ్ మొదటి జన్మదిన వేడుకలలో విక్కుర్తి.



ముత్యాల వశిష్ట రామ్ మొదటి జన్మదిన వేడుకలలో ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నేత విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పాల్గొన్నారు. చల్లపల్లిలోని రాజ్యలక్ష్మి ఆసుపత్రి రోడ్డులో గల ప్రముఖులు ముత్యాల నాగబాబు, నాగ శివ జ్యోతిల కుమారుడు వశిష్ట రామ్ మొదటి జన్మదిన వేడుకలు బుధవారం ముత్యాల చంటి, లక్ష్మిల నివాసం వద్ద ఘనంగా జరిగాయి. నాగబాబు ఆహ్వానం మేరకు వశిష్టరామ్ జన్మదిన వేడుకలకు విక్కుర్తి శ్రీనివాస్ పాల్గొని, చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కస్తూరి విజయ్ కుమార్, ప్రసాద్, విఙ్ఞేశ్వర రావు, రామ్మోహనరావు, సంజయ్, సందీప్, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### తిరునాళ్లకు ముస్తాబవుతున్న

## గోవాడ శ్రీ బాల కోటేశ్వర స్వామి వారి ఆలయం

### అంగరంగ వైభవంగా ఏర్పాట్లలో ఆలయ ఈవో ఎం.వి. శ్రీనివాస వర్మ



తెనాలి ఫిబ్రవరి 11 ( లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో ) డెల్టా ప్రాంతంలో గోవాడ తిరునాళ్లకు పెట్టింది పేరు. ఇక్కడ తిరునాళ్ళు అంగరంగ వైభవంగా జరుగుతాయి. శ్రీ బాల కోటేశ్వర స్వామివారి ఆలయానికి లక్షలాది మంది భక్తులు పిల్లాపాపలతో కుటుంబ సమేతంగా సుదూర ప్రాంతాల నుండి ఇక్కడకు వచ్చి,స్వామివారిని దర్శించుకుని, మొక్కులు తీర్చుకుంటారు. ఈ ఏడాది ఆలయ ఈవో ఎం.వి. శ్రీనివాస వర్మ దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఆలయాన్ని రంగురంగుల, అలంకరణలు, విద్యుత్ దీపాలతో, తీర్చి దిద్దుతున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఏర్పాటు చేస్తున్నారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

గురువారం 12-2-2026

# అవనిగడ్డ నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడింది...?

- అభివృద్ధిని గాలికివదిలి ఎమ్మెల్యే తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు....
- అవనిగడ్డ నియోజకవర్గంలో కులాల మతాల మధ్య చిచ్చు పెట్టే ధోరణిలో కూటమి నాయకులు ప్రవర్తించుచున్నారు...
- కులాల మతాల మధ్య వివాదాలు జరిగితే, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ దే బాధ్యత...??
- ఏడుకొండల వెంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని కూటమి నాయకులు రాజకీయం చేస్తున్నారు...
- కూటమి నాయకులు మాటలు హిందూ మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయి...
- లడ్డు ప్రసాదంలో ఎటువంటి జంతు కొవ్వు లేదని సిట్ నివేదికలో తెలిపింది...
- నీ తాటాకు చప్పుళ్లు, అరుపులు, కేకలు, గుంటూరులోనే...?ఇది దివిసీమ...??
- కూటమి నాయకులు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు...



**అవనిగడ్డ ఫిబ్రవరి 11 లక్ష్యం న్యూస్**

అవనిగడ్డ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మీడియా సమావేశంలో అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సింహాద్రి రమేష్ బాబు గారు మాట్లాడుతూ అవనిగడ్డ నియోజకవర్గంలో కూటమి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అభివృద్ధిని గాలికివదిలి, ప్రజా సోమ్మును దోచుకుంటున్నారని... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక ఒక్క కొత్త పెన్షన్ కూడా మంజూరు కాలేదని, 19 సంవత్సరాల దాటిన మహిళలకు ఇస్తానన్న 1500 ఏమయ్యాయి అని, నిరుద్యోగ భృతి 3000 ఊసే లేదని నిరుద్యోగులకు గత ఎన్నికల్లో కూటమి నాయకులు ఇచ్చిన హామీలను గాలికివదిలి, రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని రాజీకీయం చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీసున్నారని ఆరోపించారు...నియోజకవర్గంలో కులాల, మతాల మధ్య చిచ్చు పెట్టే ధోరణిలో కూటమి నాయకులు ప్రయత్నం చేస్తున్నారని, అదే జరుగితే ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పూర్తి భాద్యత వహించాలని డిమాండ్ చేశారు...గుంటూరు కాదు, దివిసీమ టిడిపి పరిశీలకులు గుర్తుంచుకో, నీ అరుపులు, కేకలు, తాటాకు చప్పుళ్ళకు భయపడేవారు, లేరు అంటూ, కులాలు మతాలు గురించి మాట్లాడుతున్నావు నువ్వు ఏమి మాట్లాడుతున్నావో నీకైనా అర్థమవుతుందా అంటూ అవనిగడ్డ టిడిపి పరిశీలకుడు రెచ్చగొట్టే ధోరణి ఆ పద్ధతులు మార్చుకోవాలని, మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు గారు, ఈ మీడియా సమావేశంలో ప్రసంగించారు...ఈ సమావేశంలో అవనిగడ్డ జడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ(లచ్చి), వైఎస్ఆర్సీపీ జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు సింహాద్రి వెంకటేశ్వరరావు, వైఎస్ఆర్సీపీ మండల పార్టీ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు, వైఎస్ఆర్సీపీ మహిళా నాయకురాలు మానేపల్లి అరుణ, మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాషా, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి గాజుల జయ గోపాల్(గోపి), వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు చింతలపూడి బాల భాస్కరరావు(బాలు), బీసీ నాయకులు జంపాన మురళీ, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు గరికపాటి వెంకట కృష్ణారావు మరియు తదితరులు పాల్గొన్నారు...

# శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సు సర్వీసులు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

మహాశివరాత్రి పురస్కరించుకొని మాచర్ల డిపో నుండి శైవక్షేత్రాలకు 42 ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు మాచర్ల డిపో మేనేజర్ బత్తుల వీరస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. 25 బస్సులు మాచర్ల నుండి పాలువాయి మీదుగా సత్రశాలకు ,2 బస్సులు గురజాల నుండి గోలి మీదిగా సత్రశాలకు,3 బస్సులు గురజాల నుండి దైదా టెంపుల్ నకు 1 బస్సు దుర్గి మీదిగా మన్నేపల్లి నకు, 1 బస్సు తెరాలకు, 10 బస్సులు మాచర్ల నుండి శ్రీశైలమునకు ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. భక్తులు ఈ సదవకాశమును వినియోగించు కోవాలి అని, మహదేవుని కృపకు పాత్రులు కాగలరని డియం వీరస్వామి కోరారు. కోరారు.

# నగరంలో 52% పూర్తయిన ఎలక్ట్రోల్ మ్యాపింగ్

**గుంటూరు ఫిబ్రవరి 11( లక్ష్యం న్యూస్)**



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)లో భాగంగా ఎలక్ట్రోల్ మ్యాపింగ్ విషయంలో రాష్ట్రంలోని ఇతర అర్బన్ నియోజకవర్గాలతో పోలిస్తే 95 గుంటూరు తూర్పు, 94 పశ్చిమ నియోజకవర్గాల్లో 52 శాతంకి పైగా మ్యాపింగ్ జరిగిందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఈఆర్ఓ, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు. బుధవారం జిఎంసి ప్రధాన కార్యాలయంలోని అదనపు కమిషనర్ చాంబర్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు పోలింగ్ కేంద్రాల వారీగా బూత్ లెవల్ ఏజంట్లను నియమించుకొని వివరాలను తమకు అందించాలని కోరారు. స్పెషల్ ఇన్సేంటివ్ రివిజన్ పై జరిగే సర్వేని రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా పరిశీలించి, సర్వే వేగవంతానికి సహకరించాలన్నారు. త్వరలో బిఎల్ఓలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సంయుక్త సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.సమావేశంలో ఏఈఆర్ఓ బి.శ్రీనివాసరావు, ఎన్.ఓంకార్ (తెలుగుదేశం), హెచ్.రామకృష్ణ (బిజెపి), డి.జాన్ బాబు (వైఎస్ఆర్సీపీ), సిహెచ్.వాసు, జి.మణికుమారి (బిఎస్పీ), తాతా సేవా కుమార్ (అమ్ ఆద్మీ పార్టి), త్రినాద్ (జనసేన) పాల్గొన్నారు.

# ఆహార నియమాల వల్ల క్యాన్సర్ దూరం

- కెయూ ఉపకులపతి ఆచార్య కె రాంజీ
- ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యములో క్యాన్సర్ అవగాహన సదస్సు




కృష్ణా విశ్వవిద్యాలయం: మచిలీపట్నం ఫిబ్రవరి 11 లక్ష్యం న్యూస్

రోజు వారి ఆహారపు అలవాట్లు మార్చుకోవడం ద్వారా క్యాన్సర్ రాకుండా చూసుకోవడం సాధ్యమవుతుందని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ అన్నారు. మణిపాల్ ఆస్పత్రికి సౌజన్యం తో కృష్ణా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ 1,2,3 ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ల ఆధ్వర్యములో బుధవారం క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంక్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్ తో పాటు ఆర్డర్ ల పై కొనుగోలు చేస్తున్న ఆహార పదార్థాల తయారీలో క్యాన్సర్ కారక పదార్థాలు ఎక్కువగా వినియోగించడం జరుగుతుందన్నారు. ఇటువంటి ఆహారపు అలవాట్లు మార్చుకోవడం ఎంతైనా అవసరమన్నారు. మహిళలు ముఖానికి పసుపు రాసుకునే అలవాటు మన పూర్వీకులు నేర్పించడానికి ప్రధాన కారణం క్యాన్సర్ రాకుండా పసుపు నిరోధిస్తుందని అన్నారు. రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు మాట్లాడుతూ తొలి దశలో క్యాన్సర్ ను గుర్తిస్తే నివారణ సులభం అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష మాట్లాడుతూ క్యాన్సర్ రాకుండా ముందుస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమం అని చెప్పారు.ఎన్ ఎస్ ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం శ్రావణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మణిపాల్ ఆసుపత్రి క్యాన్సర్ వైద్యులు డా. భవాని, డా. శ్రీదివ్య లు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారిణి డా. సల్మా, డా. శేషా రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించిన ANM దాసి సబిత , కుటుంబ సభ్యులను పరామర్శించిన:-మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు







**చల్లపల్లి ఫిబ్రవరి 11 లక్ష్యం న్యూస్**

మోపిదేవి సచివాలయంలో ఏ.యన్.యమ్ గా విధులు నిర్వహిస్తున్న చల్లపల్లి మండలం, మంగళాపురం గ్రామానికి చెందిన దాసి సబిత గారు, ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించారు, ఈరోజు ఉదయం మంగళాపురం గ్రామంలోని వారి నివాసం వద్ద సబిత గారి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సింహాద్రి రమేష్ బాబు గారు...ఈ కార్యక్రమంలో చల్లపల్లి మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీరం వెంకట సత్యనారాయణ(నాని), వైఎస్ఆర్సీపీ జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షులు కొల్లూరి శామ్యూల్, వైఎస్ఆర్సీపీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జుజ్జువరపు భాగ్యాలరావు, మండల వైఎస్ఆర్సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మెరుగు రమేష్, మాజీ పిఏసియస్ అధ్యక్షులు పేరం నాగిరెడ్డి, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు చంద్ర చిన్నిబాబు, వైఎస్ఆర్సీపీ మండల కమిటీ సభ్యులు చోరగుడి బోసు, వైఎస్ఆర్సీపీ నాయకులు కొమ్ముకూరి రాజశేఖర్, ముచ్చు నాగరాజు, దేగల సాంబయ్య, డొక్కు సోమేశ్వరరావు, కొల్లూరి ప్రశాంత్, కైతేపల్లి రాఘవులు, చోరగుడి రత్నాకరరావు, కొల్లూరి బుజ్జి, దాసి రూపు, లక్ష్మీపురం వెంకటేశ్వరరావు, కొల్లూరి పసి, మట్టా శివ, మెండు వీరబాబు, గరికపాటి వెంకట కృష్ణారావు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు...

# మెరుగైన వైద్యం అందించాలి - డాక్టర్ కలెక్టర్







- రోగుల పట్ల మర్యాదగా వ్యవహరించాలి
- ప్రతి రోగి సంతోషంగా ఇంటికి వెళ్ళాలి.
- కొరత ఉన్న మందులను వెంటనే కొనుగోలు చేయాలి.
- ఉపకరణాలన్నీ వినియోగంలో ఉండి తీరాలి.

**బాపట్ల బ్యూరో ఫిబ్రవరి 11 లక్ష్యం న్యూస్:**

ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు మంచి వైద్యం అందాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఆదేశించారు. బాపట్ల పట్టణంలోని ప్రాంతీయ వైద్యశాలను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి మంచి ఆరోగ్యం, సంతోషంతో ఇంటికి తిరిగి వెళ్లాలని కలెక్టర్ చెప్పారు. వైద్యం కొరకు వచ్చే రోగులతో మర్యాదగా వ్యవహరించాలన్నారురోగులకు సంతృప్తి స్థాయిలో వైద్యం అందించాలని కలెక్టర్ చెప్పారు. ప్రాంతీయ వైద్యశాలలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్య పరీక్షలు నిర్వహించే ప్రతి విభాగాన్ని ఆయన పరిశీలించారు. వైద్యం పొందుతున్న రోగులతో ఆయన మాట్లాడారు. వైద్య పరీక్షలకు వచ్చిన ప్రజలతోనూ ఆయన మాట్లాడారు. 100 పడకల ఆసుపత్రిలో 21 మంది వైద్యులు ఉండడం, ఓపి విభాగాలు, ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు 350 నుంచి 450 మంది వైద్య పరీక్షలకు ప్రజలు వస్తుంటారని వైద్య అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఓ పి విభాగం, తదితరమైన దస్త్రాలను ఆయన పరిశీలించారు. వైద్యం కొరకు ఎంతమంది వస్తున్నారు, ఎలాంటి కేసులు నమోదు అవుతున్నాయి, ఎలా వైద్యం అందిస్తున్నారంటూ ప్రతి డాక్టర్ తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.వైద్యశాలకు మంజూరైన యంత్రాలు, పరికరాలు, ఉపకరణాలు, తదితరమైన వస్తువులన్నీ వినియోగంలో ఉండాలని కలెక్టర్ పునరుద్ఘటించారు. వినియోగంలో లేని వస్తువులేవి వైద్యశాలలో ఉండరాదని ఆదేశించారు. రోగులకు అవసరమైన ఔషధాలు ముందస్తుగా నిల్వ చేసుకోవాలని, అందుబాటులో లేకుంటే అత్యవసరంగా కొనుగోలు చేయాలని సూచించారు. ఔషధాల కొరత లేకుండా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కాన్పుల విభాగం, ఈసీజీ, ఎక్స్ రే, స్కానింగ్ గదులు, రోగులకు గాయాలు కడిగే గదిలో ఔషధాలు, సౌకర్యాలు, ఎస్ ఎన్ సి యు లో శిశువులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ ఆసుపత్రిలోనే నెలకు 60 కాన్పులు జరుగుతుండగా, బ్లడ్ బ్యాంక్ లేకపోవడం ఏమిటన్నారు. నెలకు సగటున 100 యూనిట్ల రక్తం అవసరం కాగా, రక్త నిధి కేంద్రంలో రక్తం తక్కువగా ఉండడంపై ఆరా తీశారు. రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు. మార్చి చివరినాటికి బ్లడ్ బ్యాంక్ ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఎముకలు కీళ్ల పరీక్షల గది, ఇంజక్షన్ల గదులలో ఒక బెడ్ లేకుండా వైద్యం ఎలా అందిస్తారని వైద్యులను కలెక్టర్ నిలదీశారు. దివ్యాంగులు వచ్చినప్పుడు ఎలా పరీక్షలు చేస్తారు, ఇంజక్షన్లు ఎలా వేస్తారన్నారు. దంత పరీక్షల విభాగంలో యంత్రం పనిచేయక పోతే రోగులకు వైద్య పరీక్షలు ఎలా చేస్తారు, అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని నిలదీశారు. చర్మవ్యాధులు, శాస్త్ర చికిత్స విభాగం, రక్త నమూనాల సేకరణ, ల్యాబ్ లో యంత్రాల నిర్వహణ, సురక్ష క్లినిక్ సేవలు, గర్భిణీల పరీక్ష గదులు, ఫిజియోథెరపీ విభాగంలో అందిస్తున్న సేవలను ఆయన స్వయంగా పరిశీలించారు. కంటి వైద్య పరీక్షల విభాగంలో అందత్వ నివారణపై నెలకు 25 ఆపరేషన్లు జరుగుతుండగా, ఆపరేషన్ థియేటర్ ను పరిశీలించారు. సదరం కేంద్రంలో వైద్య పరీక్షలు, ఐ సి టి సి కౌన్సిలింగ్ విభాగం, ఔషధాల పంపిణీ కేంద్రం, ఔషధాల ప్రధాన నిల్వ కేంద్రం, మార్చురీ గదులలో సౌకర్యాలను ఆయన పరిశీలించి, సేవలపై ఆరా తీశారు. రోగులకు పంపిణీ చేస్తున్న ఔషధాలు, వైద్యశాలలో సౌకర్యాలు, అందుబాటులో ఉన్న వనరులను ఆయన అడిగి తెలుసుకున్నారు.ఆకస్మిక తనిఖీ విషయం తెలుసుకున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, డి సి హెచ్ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పద్మావతి హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. ఆయన వెంట వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధార్థ, అయితే అధికారులు, తదితరులు ఉన్నారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం

## - డాట్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.నగేష్

యడ్లపాడు, ఫిబ్రవరి - 11 (లక్ష్యం న్యూస్)

మండలంలో ఉన్న దింతెనపాడు గ్రామం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నరసరావుపేట డాట్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.నగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పత్తి పంట కాల అనంతరం కట్టెలను పొలంలోనే తగలేయకూడదని, షెడర్ యంత్రంతో సన్న ముక్కలు చేసి డికంపోజర్ ఏ మరియు బి లను 200 లీటర్ల నీటిలో కేజీ చొప్పున కలిపి తైవాన్ స్ప్రేయర్ తో పిచికారి చేసి గొర్రుతో నేలలో కలపాలని సూచించారు. ఇలా చేస్తే భూమిలో పోషకాలు, సూక్ష్మజీవులు, ఆర్గానిక్ కార్బన్లు సమృద్ధిగాఉంటాయని వివరించారు. శనగపంట నుర్పిడి తర్వాత కూడా ఇలాంటి పద్ధతి అనుసరించి రోటోవేటర్తో కలపాలని, కట్టె కుళ్ళిలోని పోషకాలు నేలకు చేరి పంటలకు ఉపయోగపడతాయని తెలిపారు.ఈ పద్ధతితో భూ భౌతికసూక్ష్మజీవులు అభివృద్ధి చెంది నేల సారవంతమవుతుందని చెప్పారు. డికంపోజర్ ఏ, బి పొడులు అమరావతి పరిశోధన కేంద్రం వద్ద అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తదనంతరం మండల వ్యవసాయ అధికారి ఏ. హరి ప్రసాద్ మాట్లాడుతూ, మొక్కజొన్న పంటలో కాంప్లెక్స్ ఎరువులను విత్తిన నెల రోజుల తర్వాతవాడకూడదని సూచించారు. సూటి ఎరువులైన యూరియా 50 కేజీలు, పోటాష్ 25 కేజీలు ఎకరానికి 40-45 రోజుల తర్వాత ఒకసారి, 60-65 రోజుల తర్వాత





మరోసారి వేయాలని రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు అనుపమ, బిలాల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్ సమక్షంలో హిట్ అండ్ రన్ బాధిత కుటుంబానికి సాయం అందజేత

విశాఖపట్నం, ఫిబ్రవరి 11 (లక్ష్యం ప్రతినిధి):

విశాఖపట్నం సిటీ కమిషనరేట్ పరిధిలో హిట్ అండ్ రన్ రోడ్డు ప్రమాదాల్లో మరణించిన లేదా తీవ్రంగా గాయపడిన బాధితులకు సహాయ సహకారాలు అందించేందుకు పోలీస్ కమిషనర్ శ్రీ శంఖబ్రత బాగ్చీ ఐపీఎస్ గారు తే.08-12-2024 న రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ సహకారంతో ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబానికి రూ.2 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.50 వేల పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. పరిహారం అందే వరకు బాధితులకు, వారి కుటుంబీకులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను ఈ కేంద్రం ద్వారా అందిస్తున్నారు.ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇప్పటివరకు 114 మంది బాధితులకు మొత్తం రూ.96 లక్షల పరిహారం అందించడం జరిగిందని పోలీస్ కమిషనరేట్ అధికారులు వెల్లడించారు.ఇదిలా ఉండగా, 2019 నవంబర్ నెలలో ఎయిర్పోర్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో జతీ.చీశీ.404/2019 బ/o 304-ూ ఖూజ కేసులో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో గంటి వెంకట నాగ సాయి రామ దిలీప్ కుమార్ (వయస్సు 27 సంవత్సరాలు, వీదీూ) అనే యువకుడు మృతి చెందాడు. అయితే కొన్ని సాంకేతిక కారణాల వల్ల బాధిత కుటుంబీకులకు ప్రభుత్వం నుండి రావలసిన పరిహారం అందించడం సాధ్యం కాలేదు.ఈ



విషయమై బాధిత కుటుంబీకులు పోలీస్ కమిషనర్ శ్రీ శంఖబ్రత బాగ్చీ ఐపీఎస్ గారిని సంప్రదించి తమ ఆవేదన తెలియజేయగా, ఆయన విజ్ఞప్తి మేరకు నగరంలోని ప్రముఖ కృష్ణ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ అధినేత శ్రీ కపిల్ సింగ్ గారు రూ.1,00,000/- (లక్ష రూపాయలు) మరియు విశాఖ సిఫ్టీ కౌన్సిల్ ట్రైనింగ్ అండ్ డెవలప్మెంట్ ట్రస్ట్ అధినేత శ్రీ బాల సతీష్ గారు రూ.50,000/- (యాభై వేల రూపాయలు) తమ స్వంత నగదుతో మానవతా దృక్పథంతో బాధిత కుటుంబానికి సహాయం అందించారు.మొత్తం రూ.1,50,000/- (లక్ష యాభై వేల రూపాయలు) పరిహారాన్ని విజయనగరం టౌన్ ధర్మపురి రోడ్డు, పద్మవతి నగర్కు చెందిన మృతుని తల్లిదండ్రులు శ్రీమతి గంటి పద్మజ, శ్రీ గంటి వెంకట సూర్యనారాయణ మూర్తి దంపతులకు తే.11-02-2026 న పోలీస్ కమిషనర్ శ్రీ శంఖబ్రత బాగ్చీ ఐపీఎస్ గారి సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి సహాయం అందించిన శ్రీ కపిల్ సింగ్ గారిని, శ్రీ బాల సతీష్ గారిని విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ శ్రీ శంఖబ్రత బాగ్చీ ఐపీఎస్ గారు అభినందించారు.

# వేటు కోసం కొలికపూడి నిరీక్షణ!

విజయవాడ, ఫిబ్రవరి 11, లక్ష్యం న్యూస్

తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వ్యవహారం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీలో హాట్ టాపిక్‌గా మారింది. అమరావతి ఉద్యమ నేతగా గుర్తింపు పొంది, చంద్రబాబు నాయుడు నమ్మకంతో టికెట్ ఇచ్చి గెలిపించిన కొలికపూడి.. ప్రస్తుతం అదే పార్టీకి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా యుద్ధం ప్రకటిస్తున్నారా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. కొలికపూడి శ్రీనివాసరావు గత కొంతకాలంగా తన అసంతృప్తిని నేరుగా కాకుండా వాట్సాప్ స్టేటస్‌ల ద్వారా వ్యక్తం చేస్తున్నారు. ఆయన పెట్టిన ఓ స్టేటస్ కూటమి ప్రభుత్వంలో కలకలం రేపింది. 3 వారాల పాటు 35 గ్రామాల్లో 480 కుటుంబాలతో ఆత్మీయ సంభాషణ జరిపాను.. రోడ్లు లేని పల్లెలు, ఉద్యోగాలు రాని పిల్లలు.. పల్లె కన్నీరు పెడుతోంది అనే అర్థం వచ్చేలా ఆయన పోస్ట్ చేయడం, పరోక్షంగా ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సొంత పార్టీ ఎమ్మెల్యే అయి ఉండి, విపక్ష వైసీపీ విమర్శించే తీరులోనే ఆయన పోస్టులు ఉండటం పార్టీ శ్రేణులను విస్మయానికి గురిచేస్తోంది.కేవలం ప్రభుత్వంపైనే కాకుండా, పార్టీలోని కీలక నేతలను కూడా ఆయన టార్గెట్ చేస్తున్నారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తన వద్ద టికెట్ కోసం రూ. 5 కోట్లు డిమాండ్ చేశారని, ఇప్పటికే కొంత మొత్తం చెల్లించానని సంచలన ఆరోపణలు చేశారు. అంతేకాకుండా, నియోజకవర్గంలో మండల అధ్యక్షుల ఎంపికలో తన ప్రమేయం లేదని, పేకాట క్లబ్‌లు నడిపేవారికి పదవులు ఇస్తున్నారంటూ బహిరంగంగానే విమర్శలు గుప్పించారు. ఈ పరిణామాలు టీడీపీ హైకమాండ్‌కు పెద్ద తలనొప్పిగా మారాయి.కొలికపూడి వైఖరి చూస్తుంటే ఆయన వైసీపీ వైపు అడుగులు వేస్తున్నారా అనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఎంపీ కేశినేని చిన్ని కూడా కొలికపూడిని వైసీపీ కోవర్టు గా అభివర్ణించడం ఈ అనుమానాలకు బలం చేకూర్చింది. గతంలో వైసీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో ఆయన భేటీ అవ్వడం, వైసీపీ సర్పంచ్‌లకు ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలు రావడంతో.. ఆయన త్వరలోనే కండువా మార్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది.ఇప్పటికే టీడీపీ క్రమశిక్షణ కమిటీ ఆయనకు నోటీసులు ఇచ్చి వివరణ కోరింది. చంద్రబాబు నాయుడు కూడా గతంలో ఆయనను హెచ్చరించినట్లు వార్తలు వచ్చాయి. అయితే, కొలికపూడి మాత్రం తన తీరు మార్చుకోకపోగా, మరింత దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ఒకవేళ పార్టీ తనపై చర్యలు తీసుకుంటే, అది తనకు రాజకీయంగా మైలేజ్ ఇస్తుందని, సానుభూతి పొందే అవకాశం ఉంటుందని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన తన నియోజకవర్గంలో సొంతంగా కార్యక్రమాలు చేసుకుంటూ, పార్టీ యంత్రాంగాన్ని పక్కన పెట్టేశారు. అలాగే టీడీపీ నుంచి కూడా ఆయనకు పిలుపులు రావడం లేదు.

**వేటు కోసం**

కొలికపూడి వ్యవహారం కేవలం ప్రజా సమస్యలకే పరిమితం కాలేదు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)పై ఆయన చేసిన ఆరోపణలు పార్టీలో భూకంపం సృష్టించాయి. టికెట్ కోసం రూ. 5 కోట్లు డిమాండ్ చేశారని, ఇప్పటికే కొంత ఇచ్చానని ఆయన అనడం టీడీపీ క్రమశిక్షణను ప్రశ్నించేలా ఉంది. దీనికి ప్రతిగా ఎంపీ చిన్ని, కొలికపూడిని "వైసీపీ కోవర్టు"గా అభివర్ణించడంతో ఈ వివాదం వ్యక్తిగత దూషణల స్థాయికి చేరుకుంది. నియోజకవర్గంలో మండల అధ్యక్షుల ఎంపికలో తనకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం, పేకాట క్లబ్ నిర్వాహకులకు పదవులు ఇస్తున్నారన్నది కొలికపూడి ప్రధాన ఆరోపణకొలికపూడి వైఖరిని గమనిస్తున్న విశ్లేషకులు దీని వెనుక బలమైన రాజకీయ వ్యూహం ఉందని భావిస్తున్నారు. పార్టీ తనపై చర్యలు తీసుకుంటే, దానిని 'దళిత నేతపై అణచివేత'గా చిత్రీకరించి సానుభూతి పొందాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో వైసీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో భేటీ కావడం, స్థానిక వైసీపీ నేతలతో సత్సంబంధాలు కలిగి ఉండటం ఆయన త్వరలోనే పార్టీ మారతారనే ఊహాగానాలకు బలం చేకూరుస్తున్నాయి. పార్టీ యంత్రాంగాన్ని పక్కన పెట్టి సొంతంగా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నియోజకవర్గంలో తనకంటూ ఒక ప్రత్యేక కేడర్‌ను నిర్మించుకోవాలని ఆయన చూస్తున్నారు.ఇప్పటికే టీడీపీ క్రమశిక్షణ కమిటీ కొలికపూడికి నోటీసులు జారీ చేసింది. సాధారణంగా క్రమశిక్షణ విషయంలో కఠినంగా ఉండే చంద్రబాబు, కొలికపూడి విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఒకవేళ ఆయనను సస్పెండ్ చేస్తే అమరావతి ఉద్యమ నేపథ్యం ఉన్న వ్యక్తిని పంపించేశారనే అపవాదు వస్తుందని, అలాగని వదిలేస్తే మిగిలిన నేతలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని పార్టీ ఆందోళన చెందుతోంది.మొత్తానికి, తిరువూరు ఎమ్మెల్యే వ్యవహారం టీడీపీలో ఒక 'ముల్లు'లా మారింది. అభివృద్ధి జరగడం లేదని ఆయన అంటున్న మాటలు వాస్తవమా లేక వ్యక్తిగత ప్రయోజనాల కోసం చేస్తున్న రచ్చా అన్నది పక్కన పెడితే, ఇది కూటమి ప్రభుత్వ ప్రతిష్టను మాత్రం దెబ్బతీస్తోంది. కొలికపూడి స్వయంగా తప్పుకుంటారా లేక పార్టీయే వేటు వేస్తుందా అన్నది వేచి చూడాలి.

# వైసీపీ మౌనం - వ్యూహమా? వైఫల్యమా

**విజయవాడ, ఫిబ్రవరి 11, లక్ష్యం న్యూస్**

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగడానికి సమయం దగ్గరపడుతుండటంతో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. మార్చి 9 నాటికి ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించడంతో రాజకీయ పార్టీలు అలర్ట్ అయ్యాయి. ఈ తరుణంలో ప్రధాన ప్రతిపక్షం వైఎస్సార్ కాంగ్రెస్ పా అనుసరిస్తున్న మౌనం, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను కలవరపెడుతోంది. ఎన్నికలకు సిద్ధమవుతున్న దాఖలాలు కనిపించకపోవడంతో, గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరించినట్లే.. ఇప్పుడు కూడా అదే బాటలో నడుస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది.సాధారణంగా ఎన్నికల షెడ్యూల్ సూచనలు రాగానే అభ్యర్థుల ఎంపిక, కమిటీల నియామకంపై పార్టీలు కసరత్తు చేస్తాయి. కానీ వైసీపీలో ప్రస్తుతం అటువంటి సందడి ఎక్కడా కనిపించడం లేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత క్యాడర్‌ను తిరిగి సమీకరించడంలో నాయకత్వం కొంత తడబడుతున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో అధికార కూటమి దూకుడుగా ఉండటం, పోలీసులు , అధికార యంత్రాంగంపై తమకు నమ్మకం లేదని గతంలోనే పార్టీ ప్రకటించినందున , పోటీకి దూరంగా ఉండటమే మేలనే ఆలోచనలో అధిష్టానం ఉన్నట్లు సంకేతాలు వస్తున్నాయి. ఎన్నికలను బహిష్కరిస్తే పరువు దక్కుతుందనేది ఒక వాదన అయితే, అది పార్టీ మనుగడకే ముప్పు అనే సంకేతాలు క్షేత్రస్థాయి నుంచి అందుతున్నాయి. స్థానిక ఎన్నికలు అంటే కేవలం పార్టీ గెలుపోటములే కాదు, గ్రామాల్లో నాయకులు తమ ఉనికిని కాపాడుకునే అవకాశం. ఒకవేళ పార్టీ పోటీ చేయకపోతే, దశాబ్దాలుగా పార్టీని నమ్ముకున్న ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు రాజకీయంగా అనాథలయ్యే ప్రమాదం ఉంది. పోటీలో లేకపోతే క్యాడర్ నిరుత్సాహపడి, తమ రాజకీయ భవిష్యత్తు కోసం అధికార కూటమి వైపు లేదా ఇతర ప్రత్యామ్నాయాల వైపు చూసే అవకాశం ఉంది.రాజకీయాల్లో మైదానం వదిలి వెళ్లడం ఎప్పుడూ సరైన సంకేతం కాదు. 2024 ఎన్నికల తర్వాత వైసీపీ గ్రాఫ్ తగ్గుతూ వస్తోందని ప్రత్యర్థులు ప్రచారం చేస్తున్న తరుణంలో, స్థానిక ఎన్నికల నుంచి తప్పుకోవడం ఆ ప్రచారానికి బలం చేకూర్చినట్లు అవుతుంది. ఎన్నికల్లో ఓడినా పోరాడామనే ముద్ర ఉంటే భవిష్యత్తుపై ఆశ ఉంటుంది, కానీ పోటీనే చేయకపోతే పార్టీ బలహీనపడిందనే ముద్ర శాశ్వతంగా పడిపోయే ప్రమాదం ఉంది. ఇది పార్టీ నుంచి వలసలను ప్రోత్సహించడమే కాకుండా, వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి పార్టీ యంత్రాంగాన్ని దెబ్బతీస్తుందన్న ఆందోళన ఆ పార్టీ క్యాడర్‌లో వ్యక్తమవుతోంది. వైసీపీ నాయకత్వం ఈ ప్రచారాన్ని ఖండించి, కేడర్‌లో ధైర్యం నింపాల్సిన అవసరం ఉంది. అధికార పార్టీ అక్రమాలకు పాల్పడుతోందని ఆరోపిస్తూనే, ప్రజాక్షేత్రంలో పోరాటం చేయడం ద్వారానే కోల్పోయిన వైభవాన్ని తిరిగి తెచ్చుకోవచ్చు. పరీక్షల లోపే ఎన్నికలు పూర్తి చేయాలనే ప్రభుత్వ ఆలోచనకు తగ్గట్టుగా, పార్టీ తన వ్యూహాన్ని మార్చుకోవాల్సి ఉంటుంది. లేనిపక్షంలో, ఈ స్థానిక ఎన్నికలు వైసీపీ ఉనికికి పెద్ద పరీక్షగా మారే అవకాశం ఉందన్న అభిప్రాయం రాజకీయవర్గాల్లో వినిపిస్తోంది.

**ఎమ్మెల్సీ ఎన్నికలు బాయ్ కాట్**

ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పదవీకాలం మార్చి 17తో, గ్రామ పంచాయతీల గడువు ఏప్రిల్ 2తో ముగియనుంది. ఈ నేపథ్యంలో మార్చిలోనే ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం, ఎన్నికల సంఘం కసరత్తు వేగవంతం చేశాయి. సాధారణంగా ఎన్నికల షెడ్యూల్ సంకేతాలు రాగానే పార్టీల్లో అభ్యర్థుల ఎంపిక, కమిటీల నియామకంతో సందడి నెలకొంటుంది. కానీ, వైసీపీ క్యాంపులో కనిపిస్తున్న నిశ్శబ్దం పలు అనుమానాలకు తావిస్తోందిగతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను వైసీపీ బహిష్కరించిన ఉదాహరణలు ఉన్నాయి. ఇప్పుడు స్థానిక ఎన్నికల విషయంలోనూ పార్టీ నాయకత్వం అదే ఆలోచనలో ఉందన్న ప్రచారం సాగుతోంది. ఇందుకు అనేక కారణాలు కూడా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం పోలీసులు, అధికార యంత్రాంగం అధికార కూటమికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, తమ అభ్యర్థులను నామినేషన్లు వేయనివ్వరని వైసీపీ ఆరోపిస్తోంది. 2024 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ద్వితీయ శ్రేణి నాయకత్వం ఇంకా కోలుకోలేదు. ఆర్థికంగా, సామాజికంగా దాడులు ఎదుర్కొంటున్న తరుణంలో ఎన్నికల బరిలోకి దిగడం సాహసమేనని కొందరు భావిస్తున్నారు. ఓడిపోతే వచ్చే పరాభవం కంటే, వ్యవస్థలపై నిరసనగా పోటీకి దూరంగా ఉన్నామని చెప్పడం ద్వారా పార్టీ పరువు కాపాడుకోవచ్చనేది కొందరి వాదన.రాజకీయాల్లో 'మైదానం వదిలి వెళ్లడం' అంటే ప్రత్యర్థికి వాకోవర్ ఇవ్వడమే. స్థానిక ఎన్నికలు కేవలం గెలుపోటములకే పరిమితం కావు, అవి పార్టీ గ్రామస్థాయి ఉనికిని చాటుకునే అవకాశం కల్పిస్తాయి. పార్టీ పోటీ చేయకపోతే దశాబ్దాలుగా జెండా మోసిన కార్యకర్తలు రాజకీయంగా అనాథలవుతారు. తమ ఉనికి కోసం వారు అధికార కూటమి వైపు లేదా ఇతర ప్రత్యామ్నాయాల వైపు చూసే ప్రమాదం ఉంది. ఇప్పటికే కీలక నేతలు పార్టీని వీడుతున్న తరుణంలో, ఎన్నికల నుంచి తప్పుకుంటే పార్టీ పూర్తిగా బలహీనపడిందనే ముద్ర పడుతుంది. ఇది పార్టీ నుంచి భారీ వలసలకు దారితీసే అవకాశం ఉంది.రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం.. పోరాటం చేయకుండా తప్పుకోవడం వల్ల వైసీపీకి దీర్ఘకాలికంగా నష్టమే జరుగుతుంది. ఓడినా పోరాడామనే ముద్ర ఉంటేనే క్యాడర్‌లో భవిష్యత్తుపై ఆశ చిగురిస్తుంది. వైసీపీ నాయకత్వం అధికార పార్టీ అక్రమాలను ఎండగడుతూనే, ప్రజాక్షేత్రంలో గట్టిగా నిలబడాలి.మార్చిలో జరగబోయే ఈ స్థానిక ఎన్నికలు వైసీపీకి ఒక "లిట్మస్ టెస్ట్" లాంటివి. ఈ పరీక్షలో పోటీ చేసి ఉనికిని చాటుకుంటుందో లేక బహిష్కరణ పేరుతో వెనకడుగు వేస్తుందో వేచి చూడాలి. ఏదేమైనా, ఈ నిర్ణయం ఏపీ రాజకీయాల్లో వైసీపీ భవిష్యత్తును నిర్ణయించబోతోంది.

# స్మార్ట్ డిజిటల్ లాజిస్టిక్ కేంద్రాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 11 లక్ష్యం న్యూస్

తెలంగాణలో కొత్తగా 12 లాజిస్టిక్ పార్కులు ఏర్పాటు చేసేందుకు రేవంత్ సర్కార్ ప్రణాళికలు రచిస్తోంది. రోడ్డు, రైలు, విమాన మార్గాలతో వీటిని కనెక్ట్ చేయనున్నారు. ఈ మేరకు సర్కార్ మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తోంది. కొన్ని ప్రాంతాల్లో డ్రై పోర్టులు, గిడ్డంగులుగా ఏర్పాటు చేసి స్మార్ట్ డిజిటల్ లాజిస్టిక్ కేంద్రాలుగా అభివృద్ధి చేయనున్నారు.తెలంగాణను అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు రేవంత్ సర్కార్ 'తెలంగాణ రైజింగ్ 2047' నినాదంతో ముందుకెళ్తోంది. అందులో భాగంగా.. రాష్ట్రాన్ని దేశంలోనే ప్రధాన లాజిస్టిక్ హబ్‌గా మార్చే దిశగా భారీ ప్రణాళికలు రచిస్తోంది. అందులో భాగంగా.. తెలంగాణ లాజిస్టిక్ పాలసీ 2.0 సమగ్ర మాస్టర్‌ప్లాన్ రూపొందుతోంది. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే లక్ష్యంతో.. రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని ప్రయత్నిస్తోంది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా 12 కొత్త లాజిస్టిక్ పార్కులు , అవసరమైన చోట్ల డ్రై పోర్టులు, అత్యాధునిక గిడ్డంగులను నిర్మించేందుకు రెడీ అవుతున్నారు.ప్రధానంగా పరిశ్రమలను ఆకర్షించడం, ఎగుమతులను ప్రోత్సహించడం, రవాణా ఖర్చులను తగ్గించడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తుంది. రోడ్డు, ట్రైన్, విమాన విమాన మార్గాలను కనెక్ట్ చేస్తూ ఒక పకడ్బందీ సరఫరా వ్యవస్థను నిర్మించనున్నారు. వ్యవసాయాధారిత పరిశ్రమలకు, పారిశ్రామిక క్లస్టర్లకు, ఈ-కామర్స్ సంస్థలకు ఈ మాస్టర్‌ప్లాన్ బ్యాక్‌బోన్‌గా నిలవనుంది. పర్యావరణహిత విధానాలు, ఆటోమేషన్ ద్వారా లాజిస్టిక్ రంగాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దనున్నారు. ఇప్పటికే మనోహరాబాద్ సమీపంలో మెగా మల్టీమోడల్ లాజిస్టిక్ పార్క్ పనులు జరుగుతున్నాయి. త్వరలోనే హైదరాబాద్ శివారులోని మంగళపల్లి, బాటసింగారం తరహాలో మరిన్ని పార్కులను విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.హైదరాబాద్ ఔటర్ రింగు రోడ్డు, రీజినల్ రింగు రోడ్డు మధ్య ఉన్న ప్రాంతాన్ని పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ' (ప్యూర్) జోన్‌గా ప్రభుత్వం గుర్తించింది. ఇక్కడ తయారీ యూనిట్లు, ఎంఎస్ఎంఈ క్లస్టర్లు, లాజిస్టిక్ హబ్‌లను ఏర్పాటు చేయటం ద్వారా గ్రామీణ, పట్టణ ఆర్థిక వ్యవస్థలను వేగంగా కనెక్ట్ చేయనున్నారు. దీనివల్ల భారీస్థాయిలో ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా.. సరుకు రవాణాకు అత్యంత అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుంది. అలాగే, ఫ్యూచర్ సిటీ నుంచి బందరు పోర్టు వరకు ప్రతిపాదించిన 297 కిలోమీటర్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే, రైల్వే లైన్, ఈ డ్రై పోర్టులను కనెక్ట్ చేస్తూ రాష్ట్ర ఎగుమతులను ప్రోత్సహించనున్నారు.ఎయిర్ కార్గో రంగాన్ని కూడా మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇప్పటికే శంషాబాద్ విమానాశ్రయం ఔషధాలు, ఎలక్ట్రానిక్స్ వంటి విలువైన సరుకు రవాణాలో దేశంలోనే ప్రముఖ కేంద్రంగా ఉంది. ఈ ఎయిర్ కార్గో సేవలను రోడ్డు, రైలు మార్గాలతో సమన్వయం చేయడం ద్వారా 'మల్టీ-మోడల్ కనెక్టివిటీ'ని సాధించాలని అధికారులు భావిస్తున్నారు. ఈ సమగ్ర లాజిస్టిక్ విధానం అమల్లోకి వస్తే.. తెలంగాణ పారిశ్రామిక రంగంలో అగ్రగామిగా నిలవటం ఖాయం.

# పేద రోగులకు రోబోటిక్ విధానంలో ఫ్రీగా సర్జరీలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11 లక్ష్యం న్యూస్**

క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న పేద రోగులకు ఎంఎన్‌జే ఆసుపత్రిలో ఉచితంగా సర్జరీలు చేస్తున్నారు. రోబోటిక్ విధానంలో రోగులకు ఆరోగ్యశ్రీ పథకం కింద శస్త్రచికిత్సలు చేస్తున్నారు. గత రెండున్నరేళ్లలో ఆసుపత్రిలో రూ.12.5 కోట్ల విలువైన సర్జరీలు చేసినట్లు వైద్యులు వెల్లడించారు.పేద రోగులకు నిజంగా ఇది వరమనే చెప్పాలి. హైదరాబాద్ నగరంలోని ప్రభుత్వ ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రిలో పేద రోగులకు రోబోటిక్ విధానంలో అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్నారు. అవి కూడా ఉచితంగా. గడిచిన 30 నెలల వ్యవధిలో దాదాపు రూ.12.5 కోట్ల విలువైన రోబోటిక్ సర్జరీలు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సేవలను ఆరోగ్యశ్రీ కింద పూర్తి ఉచితంగా పేద రోగులకు అందిస్తున్నారు. గత రెండున్నరేళ్లలో రికార్డు స్థాయిలో 250 వరకు రోబోటిక్ సర్జరీలు చేశారు. హైదరాబాద్ నగరం నుంచే కాకుండా ఇతర జిల్లాలు, సరిహద్దు రాష్ట్రాల నుంచి ప్రతి రోజూ 700-800 వరకు రోగులు క్యాన్సర్ చికిత్సల కోసం ఆసుపత్రిని ఆశ్రయిస్తుంటారు. చేతిలో చిల్లిగవ్వ లేకుండా చాలామంది రోగులు వస్తుంటారు. సాధారణంగా ఒక రోబో సర్జరీకి ప్రైవేటు ఆసుపత్రిలో అయితే రూ.5 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రభుత్వం ఎంఎన్‌జేకు ఒక్కో రోబో సర్జరీకి రూ.1.5 లక్షల వరకు చెల్లిస్తోంది.కిడ్నీ, పెద్దపేగు, గ్యాస్ట్రిక్, గర్భసంచి, అన్నవాహిక, ప్రొస్టేట్ క్యాన్సర్లకు గతంలో కోత పెట్టి క్యాన్సర్ గడ్డలను తొలగించే వారు. అయితే అతి చిన్న క్యాన్సర్ గడ్డలను తొలగించడానికి డాక్టర్లకు కొన్నిసార్లు సాధ్యమయ్యేది కాదు. అధిక రక్త స్రావంతో పేషెంట్లు ఎక్కువ రోజులు హాస్పిటల్స్‌లోనే ఉండాల్సి వచ్చేది. ప్రస్తుతం అత్యాధునిక సర్జికల్ రోబోతో అతి చిన్న కణతులను చాలా ఈజీగా తొలగిస్తున్నారు. ఎలాంటి కోత లేకుండానే.. నాలుగు రంధ్రాలతో రోబో చేతులు లోపలకు వెళ్లి క్యాన్సర్ గడ్డలను పూర్తిగా తొలగిస్తున్నాయి. డాక్టర్లకు చేతులు వణుకు సమస్య ఉంటే ఈ శస్త్రచికిత్సలు చాలా కష్టమయ్యేవి. ప్రస్తుతం రోబోలతో సర్జరీలు చేస్తుండటంతో ఆ పరిస్థితి లేదు. ఇన్‌ఫెక్షన్లకు ఆస్కారం కూడా చాలా తక్కువ. మహిళల్లో వచ్చే గర్భాశయ క్యాన్సర్‌కు రోబోటిక్ సహాయ శస్త్ర చికిత్స మంచి ఫలితాలు అందిస్తోంది.ఇక తెలంగాణలో వైద్యారోగ్యశాఖ బలోపేతానికి సర్కార్ కీలక చర్యలు తీసుకుంటుంది. ఆసుపత్రుల్లో వైద్యులతో పాటు ఇతర సిబ్బంది నియామకానికి ఆదేశాలు ఇచ్చింది. దాంతో పాటుగా కొత్తగా ఆసుపత్రుల నిర్మాణం.. ఇప్పటికే ఉన్న ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేస్తున్నారు. జిల్లాల్లోనూ డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేసి కిడ్నీ రోగులకు ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకుంటున్నారు.

## అన్న క్యాంటీన్లో పరిశుభ్రత చర్యలు తీసుకోండి



గుంటూరు ఫిబ్రవరి 11 (లక్ష్యం న్యూస్) :అన్నక్యాంటీన్ల పరిసరాల్లో వినియోగంలో లేని వస్తువులను తొలగించి, శుభ్రత పాటించాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. బుధవారం ఐడి హాస్పిటల్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. శ్రీఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలోని అన్న క్యాంటీన్లలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వినియోగించని వస్తువులను తొలగించాలన్నారు. ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి, ఆహార నాణ్యత, రుచిపై అడిగి తెలుసుకొని, ఏమైనా సమస్యలు ఉంటే తెలియచేయడానికి ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కార్మిక హక్కుల పరిరక్షణకై నేడు సార్వత్రిక సమ్మె సిపిఐ మద్దతు




గుంటూరు ఫిబ్రవరి 11 (లక్ష్యం న్యూస్) భారతదేశ వ్యాప్తంగా నేడు జరగబోయే సార్వత్రిక సమ్మెకు సిపిఐ జాతీయస్థాయిలో సంపూర్ణ మద్దతు ప్రకటించిందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు తెలిపారు. గుంటూరు సిపిఐ కార్యాలయం మల్లయ్య లింగం భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం కార్మికులు శతాబ్ద కాలంగా సాధించుకున్న పలు చట్టాలను రద్దు చేసి నాలుగు కార్మిక కోడ్ల పేరుతో కార్మిక హక్కులను హరించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు.కార్మిక, రైతాంగ, గ్రామీణ కూలీలతో పాటు పట్టణ, పారిశ్రామిక మరియు వైట్‌కాలర్ ఉద్యోగులు కూడా ఈ చారిత్రక సమ్మెలో పాల్గొనబోతున్నారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 25 నుంచి 35 కోట్ల మంది సమ్మెలో భాగస్వాములు కానున్నారని తెలిపారు. రాష్ట్రంలో 8 గంటల బదులు 12 గంటల పని విధానానికి సంబంధించిన జీఓను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, లేనిపక్షంలో తీవ్ర పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

# పోర్టు రాకతో

## మచిలీపట్టణానికి మహర్దశ

**విజయవాడ, ఫిబ్రవరి 11, లక్ష్యం న్యూస్**

మచిలీపట్నం రూపురేఖలు మారబోతున్నాయి. అక్కడ కొత్తగా షిప్ బిల్డింగ్, రిపేర్ల కోసం సెంటర్ ఏర్పాటు చేయడానికి గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. ఏపీ ప్రభుత్వం మారిటైమ్ బోర్డుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు మచిలీపట్నంలో షిప్‌బిల్డింగ్, రిపేర్ సౌకర్యాల ఏర్పాటు కోసం పలు సంస్థలతో సంప్రదింపులు జరుగుతున్నాయి. అనుకున్నట్లుగానే మచిలీపట్నం వాసుల కల నెరవేరనుందని జనసేన పార్టీ ఎంపీ వల్లభనేని బాలశౌరి అన్నారు.. ఈ ప్రాంత రూపురేఖలు మారిపోతాయంటున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పోర్టుల అభివృద్ధిపై ఫోకస్ పెట్టింది. ముఖ్యంగా రాష్ట్ర రాజధానికి సమీపంలో ఉన్న మచిలీపట్నం పోర్టు పనుల్ని కేంద్రం సహకారంతో మరింత వేగవంతం చేసింది. తాజాగా మచిలీపట్నంలో నౌకా నిర్మాణం (షిప్ బిల్డింగ్), మరమ్మతుల కోసం కేంద్రం ఏర్పాటు దిశగా అడుగులు పడ్డాయి. మారిటైం బోర్డు సీఈవో ఆర్ఎఫ్‌పీ జారీ చేసేందుకు ప్రభుత్వాన్ని అనుమతి కోరగా.. గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఏపీ మారిటైం బోర్డు రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ (ఆర్ఎఫ్‌పీ) జారీ చేసేందుకు ప్రభుత్వం అనుమతించింది. మచిలీపట్నంలో ప్లాన్ చేస్తున్న నౌకా నిర్మాణం, మరమ్మతుల కేంద్రాన్ని డీబీఎఫ్‌వోటీ (డిజైన్, బిల్ట్, ఫైనాన్స్, ఆపరేటింగ్ అండ్ ట్రాన్స్‌ఫర్) విధానంలో ఏర్పాటు చేయనున్నారు.మచిలీపట్నంలో ప్లాన్ చేస్తున్న నౌకా నిర్మాణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఓ సంస్థ ప్రతిపాదించిందట. 200 ఎకరాలలో, సుమారు రూ.1,500 కోట్లతో గోవా షిప్‌యార్డు లిమిటెడ్ మచిలీపట్నంలో నౌకా నిర్మాణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని చెబుతోందట. ఈ మేరకు భూమిని కేటాయించాలని కూడా కోరింది. అయితే రూ.7,600 కోట్లతో ప్రాజెక్టు చేపట్టేందుకు యునైటెడ్ పెట్రో గ్రూప్ కూడా అధికారులతో సంప్రదింపులు జరుపుతోందట. త్వరలోనే దీనిపై కూడా క్లారిటీ వస్తుందని భావిస్తున్నారు. ఇదిలా ఉంటే.. మచిలీపట్నంలో పోర్టు నిర్మాణ పనులు రూ.4,735.18 కోట్ల వ్యయంతో జరుగుతున్నాయి. మచిలీపట్నం పోర్టులో 2026 డిసెంబరు నాటికి కార్యకలాపాలు ప్రారంభించాలని భావిస్తున్నారు.ఏపీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి స్పందించారు. 'మచిలీపట్నంలో నౌకా నిర్మాణం, మరమ్మత్తుల సదుపాయాలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయడం బందరు అభివృద్ధికి కొత్త అధ్యాయం. పోర్ట్ రూపురేఖలు మారి, ఉపాధి అవకాశాలు విస్తరించే చారిత్రాత్మక నిర్ణయం. ఈ అంశానికి సంబంధించిన జివోను జారీ చేసి అనుమతులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారికి నా కృతజ్ఞతలు' అంటూ మచిలీపట్నం ఎంపీ బాలశౌరి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

# ఆ ప్రాంతాలు.. ఇక సూపర్

నెల్లూరు, ఫిబ్రవరి 11, లక్ష్యం న్యూస్

రాష్ట్రంలో రవాణా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి నెల్లూరు వరకు రైల్వే లైన్లను 4 వరుసలకు పెంచాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మార్గంలో రైల్వే లైన్లు పెరగడం ద్వారా సరకు రవాణా వేగవంతంగా చేయవచ్చు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 774 రైల్వే లెవల్ క్రాసింగ్ల వద్ద ఆర్వోబీ, ఆర్‌యూబీలను నిర్మించి, రైల్వే గేట్లు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. హైదరాబాద్- అమరావతి- చెన్నై, హైదరాబాద్-బెంగళూరు వంటి బుల్లెట్ రైలు కారిడార్లు ఏపీ మీదుగా వెళ్లడం వల్ల ఏపీకి భారీ ప్రయోజనం చేకూరుతుందని సీఎం చంద్రబాబు దీమా వ్యక్తం చేశారు. రైల్వేతో పాటు జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సైతం నిధుల కొరత ఉన్న కారణంగా, అందుకు అవసరమైన భూసేకరణపై కలెక్టర్లు ఫోకస్ చేయాలని సూచించారు. గడువులోగా భూములు సేకరించేందుకు ప్రయత్నించాలని, తమకు సంబంధం లేదు అనేలా కలెక్టర్లు వ్యవహరించకూడదని మంత్రులు, కార్యదర్శుల సదస్సులో సీఎం చంద్రబాబు సూచించారుప్రస్తుతం ఉత్పత్తుల రవాణా ఖర్చు సగటున 14 శాతంగా ఉందని, దీనిని 7 నుంచి 8 శాతానికి తగ్గించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ఏపీలో ప్రస్తుతం 400 లక్షల టన్నుల ఉద్యాన పంటలు ఉత్పత్తి అవుతుండగా, రాబోయే ఐదేళ్లలో దీనిని 1,000 లక్షల టన్నులకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO